మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం

2

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్

2

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 9 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 283 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# కమల వికాసం

**27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై ఎగిరిన కాషాయజెండా**

- ఢిల్లీలో ఆప్‌ను ఊడ్చేసిన బీజేపీ
- ఢిల్లీలో కేజ్రీ'వాల్'ను బద్దలుగొట్టిన బీజేపీ
- బీజేపీ దెబ్బకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ అగ్రనేతలు ఓటమి
- గత ఎన్నికల్లో 62 సీట్లు గెలిచిన ఆప్ ఈసారి ప్రభావం చూపలేకపోయింది

2లో

## బీజేపీ 48... ఆప్ 22...

## ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న బీజేపీ... మట్టికరిచిన అధికార ఆప్

## కనీసం ఉనికిని చాటుకోలేకపోయిన కాంగ్రెస్

*బీజేపీ 48 స్థానాలతో చారిత్రక విజయం సాధించగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కౌంటింగ్ ముగిసే సమయానికి బీజేపీ 47 స్థానాలు కైవసం చేసుకోగా, ఓ స్థానంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. ఈసారి కూడా తామే గెలుస్తామని ఆప్ నిబ్బరంగా ఉన్నప్పటికీ, ఓటరు తీర్పు అందుకు భిన్నంగా ఉంది. వరుసగా రెండు పర్యాయాలు ఆప్ ను గెలిపించిన ఢిల్లీ ప్రజలు... ఈసారి బీజేపీకి జై కొట్టారు. ఈ విజయంతో 27 ఏళ్ల తర్వాత బీజేపీ మళ్లీ ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించబోతోంది.*

**సీఎం రేసులో పర్వేష్ వర్మ** 2

## వరుసగా మూడోసారి కాంగ్రెస్'0'

**ఢిల్లీలో వరుసగా మూడోసారి ఖాతా తెరవని కాంగ్రెస్**

ప్రజా జ్యోతి, న్యూఢిల్లీ

ఘనమైన రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం మూటగట్టుకుంది. హస్తినలో చక్రం తిప్పిన హస్తం పార్టీ ఇప్పుడు చతికిలపడింది. ముచ్చటగా మూడోసారి ఖాతా తెరవలేకపోయింది. ఒకప్పుడు హ్యాట్రిక్ విజయాలు అందుకున్న కాంగ్రెస్ ఇంతలా - మిగతా2లో



## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2లో



## ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ

- ఆప్ రాజకీయాలకు ప్రజల కరెంట్ షాక్
- బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విజయోత్సవ సంబరాలు
- ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాకు ఘన స్వాగతం

2లో




## రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం..
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి
- తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలి

2లో





## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేదోమధనం

- అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణ
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యూహరచనలో నిమగ్నం

ప్రజా జ్యోతి, హైదరాబాద్

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యూహరచనలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని గోల్కొండ హోటల్లో కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ ఎంపీ - మిగతా2లో

# కులగణనకు చట్టబద్ధత



- ప్రధాని మోదీ ఓబీసీనే కాదని....నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారు
- ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరు
- ఓబీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీకి లేదు
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా జ్యోతి, హైదరాబాద్

మంత్రివర్గ విస్తరణ కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలపై అధిష్ఠానం నీళ్లు చల్లింది. మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదర నందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నా రన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్... పలు అంశాలపై చర్చించారు. కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందర లేదన్న ఆయన... ప్రధాని మోదీ ఓబీసీనే కాదని.... నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించా రన్నారు. కులగణన పకడ్బందీగా - మిగతా2లో

## కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్

- మీ సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులకు దరఖాస్తుకు ప్రభుత్వం వెసులుబాటు
- తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేయాలని ఈసీ ఆదేశాలు

2లో

# కమల వికాసం



దిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ- బీజేపీ ఘన విజయం సాధించింది. వరుసగా మూడుసార్లు గెలిచిన ఆప్‌ను గద్దె దించి 27 ఏళ్ల తర్వాత దిల్లీ కోటపై ఎగిరిన కాషాయజెండా ఎగురవేసింది. 70 అసెంబ్లీ నియోజకవర్గాలున్న దిల్లీలో ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటింది. మొత్తం 48 సీట్లను సాధించింది. బీజేపీ దెబ్బకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఆప్ కంచుకోటలను బీజేపీ అభ్యర్థులు బద్దలుకొట్టారు. గత ఎన్నికల్లో 62 సీట్లు గెలిచిన ఆప్ ఈసారి ప్రభావం చూపలేకపోయింది. 22 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఈసారీ ఖాతా తెరవలేదు.

సుదీర్ఘ కాలం పాటు దేశ రాజధానిలో అధికారం లేకుండా ఉన్న బీజేపీ ఈ సారి ఎలాగైనా గెలవాల్సిందేనని పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోలేదు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచార వ్యూహాల వరకు బీజేపీ అధిష్ఠానం పక్కాగా పర్యవేక్షించింది. కేజ్రీవాల్?ను ఓడించిన పర్వేశ్ సాహిబ్ సింగ్ అభ్యర్థిత్వం కూడా బీజేపీ ఆచితూచి ప్రకటించింది.

బీజేపీకి అనకూలించిన అంశాలు

దిల్లీ లిక్కర్ స్కామ్, గాలి కాలుష్యం, వరదలు, యమునా నది కాలుష్యం అంశాలపై ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. అవినీతి వ్యతిరేక పునాదులపై నిర్మితమైన ఆప్‌పై అవినీతి ఆరోపణలను ప్రజలల్లోకి బలంగా తీసుకెళ్లడంలో బీజేపీ పెద్దల వ్యూహాలు ఫలించాయి. తాము అమలు చేస్తున్న ఉచిత పథకాలే ప్రధాన అస్త్రంగా ఆప్ ఎన్నికల బరిలోకి దిగింది. మిగతా సమస్యలపై తూతూమంత్రంగానే హామీలు గుప్పించింది. అయితే గతే రెండు పర్యాయాలుగా ఉన్న ప్రభుత్వం వ్యతిరేకతకు తోడు బీజేపీ కూడా ఈ ఎన్నికల్లో ఆప్?నకు పోటీగా ఉచితాలు ప్రకటించింది. ఇది వరకే అమలులో ఉన్న పథకాలను తొలగించమని, అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది.

బూత్? స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థగతంగా పక్క ప్రణాళిక రూపొందించుకుంది బీజేపీ. అగ్రనేతలను ఇంఛార్జులుగా నియమించింది. దిల్లీ ప్రజలు క్షేత్ర స్థాయిలో అనుభవిస్తున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసింది. స్థానిక సంక్షేమ సంఘాల స్థాయిల్లో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సమస్యలకు ప్రజలకు అవగాహన కల్పించింది.

తమకు ఓటు వేస్తారనుకున్న ఏ ఒక్క ఓటరు మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంది. సొంతూర్లకు వెళ్లినవారిని ఫోన్లు చేసి మరీ రప్పించే ప్రయత్నం చేసింది బీజేపీ. దీనికి తోడు ఎప్పటిలాగే ఈ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీ హవా బీజేపీకి అనుకూలించింది. మధ్యతరగతి ప్రజలపై బీజేపీ ప్రధానంగా దృష్టిసారించింది. ఆఖరి నిమిషంలో- వారికి ఉపశమనం కలిగించేలా రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం కూడా బీజేపీకి ప్లస్ అయింది. కాలుష్యంతో పాటు దిల్లీ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సమస్యలు రోడ్లు, సీవరేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం. ఈ పరిస్థితికి దిల్లీ లెఫ్టినెంట్? గవర్నర్? అడ్డుపడడమే కారణం అని ఆప్? ఆరోపించింది. అయితే, రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ ఉంటే పనులు సులువుగా జరుగుతాయనే భావన దిల్లీ ప్రజల్లో కలగడం బీజేపీకి అనుకూలించింది. ఇలాంటి సమస్యలను ఆప్? నుంచి బయటకు వచ్చి స్వాతీ మల్లివాల్? వంటి వారు కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఆప్? పాలనలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ఎండగట్టారు.

# దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ

ఆమ్‌ఆద్మీ పార్టీ షార్ట్‌కట్ రాజకీయాలకు దిల్లీ ఓటర్లు షార్ట్ సర్క్యూట్ ఇచ్చారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించిందన్నారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ శ్రేణులు ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మోదీని గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేసించిన ప్రధాని మోదీ ప్రసంగించారు. "దిల్లీ విజయం సామాన్య విషయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం ఇచ్చింనందుకు దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం. దిల్లీ ఒక మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా బీజేపీ దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ."

-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**'మా పని తీరు చూసే మళ్లీ పట్టం కట్టారు'**

మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. ఎన్?డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం అని మోదీ హామీ ఇచ్చారు. బీజేపీపై విశ్వాసం ఉంచారు: జేపీ నడ్డా

దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించారని, అందుకోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని జేపీ నడ్డా అన్నారు. 'మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆప్? అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిది. దిల్లీ ప్రజల సమస్యలన్నీ గాలికి వదిలేసింది' అని నడ్డా విమర్శించారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేదోమధనం

-మొదటిపేజీ తరువాయి

డీకే అరుణ, , బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. పార్టీ ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు.

బీజేపీ పదాధికారుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు పార్టీ నేతలకు కీలక సూచనలు చేశారు. అదేవిధంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు చూస్తున్నాం. ఎవరు ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి సానుకూలంగా ఉన్నాయి. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బిజెపి బలం పెరిగింది. అదే దిశగా కృషి చేసి తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ చైతన్యంగా ఆలోచించి ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు.

ఈ భేటీ అనంతరం బీజేపీ పదాధికారుల సమావేశం కూడా జరిగింది. ఇందులో ప్రచార వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించారు. పార్టీ నేతలు బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### ముందుకు సాగని..భూ భారతి

**హైదరాబాద్ :** భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్సీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్?లో కూడా 35 మాడ్యుల్స్?ను ఆరుకు కుదిస్తామని.. ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యర్ర్ఫ్రెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్?ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్స్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు.పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

## కులగణనకు చట్టబద్ధత

-మొదటిపేజీ తరువాయి

చేపట్టామని... ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇప్పుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా లెక్కలు ఉన్నా....విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవులు అన్ని వర్గాల్లో ఉన్నారు కాబట్టి వారిని...జైన్‌లు,సిక్కులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబాట్టి వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదని సీఎం తెలిపారు.ముఖ్యమంత్రి పీఠాన్ని ఓబీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీకి లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో అధిష్టాన పెద్దలను కలిసిన అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం....సీఎం పీఠం బీసీలకు ఇవ్వాలంటున్న బీజేపీ..రెండు తెలుగురాష్ట్రాల్లో వారి అధ్యక్షులను మాత్రం అగ్రవర్ణాలకు కట్టబెట్టిందన్నారు. బీసీలను తప్పించి మరీ చేజిక్కించుకున్నారన్నారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష పదవిని, సికింద్రాబాద్ నుంచి ఎప్పుడూ గెలుపొందే దత్తాత్రేయ నుంచి లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డేనన్నారు. బీజేపీ శానసభాపక్షం నేత మహేశ్వర్‌రెడ్డిని కూడా కిషన్‌రెడ్డే నియమించారని సీఎం గుర్తు చేశారు. వాళ్లు పదేపదే చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఓబీసీ కాదని... నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని ఆయన కన్వర్ట్ అయ్యారన్నారు. 2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ఆయన సీఎం అయిన తర్వాత బీసీల్లో కలిపారని గుర్తు చేశారు.ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఉన్నా వారి సంఖ్య ఖచ్చితంగా లేకపోవడం వల్ల ఈ రిజర్వేషన్ల అంశంలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని...ఇప్పుడు కులగణన ద్వారా ముస్లింల సంఖ్య తేల్చడంతో ఈ లెక్కలు కోర్టుకు సమర్పిస్తే...వారికి న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందుతాయన్నారు. తాజా లెక్కల ప్రకారం ముస్లింలలో 10.08శాతం ఓబీసీలు ఉన్నా...వారికి బీసీ-ఈ కిందఇచ్చిన 4శాతం రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని...అందువల్ల ఓబీసీలు భయపడాల్సిన పనిలేదని సీఎం తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే మొత్తం తప్పుల తడకన్న సీఎం రేవంత్‌రెడ్డి....ఎస్సీ ఉపకులాలు 82 ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెప్పారని వాస్తవంగా ఉన్నది 59 అన్నారు. ఎలాంటి తప్పులు తలెత్తకుండా శాస్త్రీయంగా సర్వే చేయడం వల్లే 50 రోజులు పట్టిందన్నారు. ఈ కులగణనకు త్వరలోనే చట్టబద్ధత తీసుకొస్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జ్యుడిషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేశాం తప్ప....ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఏమీలేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని...ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహాయించిన తర్వాత 50 శాతం లోపు మిగిలిన రిజర్వేషన్ల ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినందున బీసీలకు ఇవ్వలేమన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే మాత్రం రాజ్యాంగ సవరణ చేయాల్సిందేనన్నారు. అందుకే మేం పార్టీ తరఫున ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. బీసీ కులగణనపై మండల,జిల్లా,రాష్ట్రస్థాయిలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం అమోదం తర్వాతే కులగణన చేపట్టామన్నారు.బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలన్న తొందరేమీ తనకు లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## వరుసగా మూడోసారి కాంగ్రెస్ '0'

-మొదటిపేజీ తరువాయి

దిగజారిపోవడానికి కారణాలేంటి ఎగ్జిట్ పోల్స్‌అంచనాలను నిజం చేస్తూ దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ జయకేతనం ఎగరవేసింది. ఆమ్‌ఆద్మీ పార్టీని గద్దె దించిన బీజేపీ దిల్లీ అధికార పగ్గాలను చేపట్టనుంది. ఒకప్పుడు హ్యాట్రిక్? విజయాలతో హస్తినను హస్తగతం చేసుకున్న హస్తం పార్టీ ముచ్చటగా మూడోసారి ఖాతా కూడా తెరవలేక చతికిలపడింది. ఫలితంగా దిల్లీలో ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.

**అప్పుడు విజయాల్లో హ్యాట్రిక్**

దిల్లీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తొలిసారి బీజేపీ విజయం సాధించగా, 1998లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ మొదటిసారి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఆనాటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయబావుట ఎగురవేస్తూ వచ్చింది. ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ నాయకత్వంలో హస్తం పార్టీ హస్తినలో తిరుగులేని శక్తిగా ఎదిగింది. 2003, 2008 ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. ఆనాడు కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉండడం వల్ల దిల్లీ రాష్ట్ర రాజకీయాలను హస్తం శ్రేణులు శాసించే స్థాయికి ఎదిగారు. ఇదంతా దేశ రాజధానిలో ఒకప్పటి కాంగ్రెస్? పార్టీ వైభవం. అనంతరం దేశ రాజకీయాల్లోకి ఆమ్‌ఆద్మీ పార్టీ రంగప్రవేశం చేసింది. కాంగ్రెస్ పాలనలో వేళ్లూనుకుపోయిన అవినీతి, లంచగొండితనాన్ని భరించలేకపోయిన దిల్లీ ప్రజలకు 'ఆప్' (%ూూూ%)ఒక ఆశాకిరణంగా కనిపించింది.

**ఆప్ ఎంట్రీతో అంతా ఛేంజ్**

ఫలితంగా కాంగ్రెస్ ఓటు బ్యాంకు భారీగా ఆప్? పైపునకు మళ్లడంతో 2013 ఎన్నికల్లో హస్తం పార్టీ 8 స్థానాలకు పడిపోయింది. ఇక 2015, 2020 ఎన్నికల్లో మరింత దిగజారి ఒక్కస్థానంలోనూ తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోలేని కాంగ్రెస్ రిక్త హస్తాలతో మిగిలింది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక స్థానంలో గెలవడం పక్కనబెడితే ఉన్న ఓటు బ్యాంకు కూడా తరిగిపోయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు బీజేపీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్? పార్టీ కనిపించగా, ఇప్పుడు ఆ స్థానాన్ని ఆప్ ఆక్రమించింది. కొద్ది కొద్దిగా చాప కింద నీరులా ఉత్తరాదిలో వివిధ రాష్ట్రాల్లో విస్తరిస్తూ వెళ్లిన ఆప్, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయంగా మారింది. ఫలితంగా హస్తం పార్టీ ఓటర్లు ఆప్? వైపునకు మళ్లడం వల్ల దిల్లీ సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్? పార్టీ వన్నె తగ్గుతూ వచ్చింది. కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లు, బీజేపీ విధానాలు నచ్చని వారు ఆప్? వైపు మళ్లడం వల్ల కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారింది.


**నాయకత్వ లోపం!**

సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దేశ రాజధానిలో షీలా దీక్షిత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 15ఏళ్ల పాటు అధికారంలో నిలిచింది. ఆమె తర్వాత రాష్ట్రంలో పార్టీని నడిపే బలమైన నేత కరవైన నేపథ్యంలో దిల్లీలో హస్తం పార్టీ మనుగడ ప్రశ్నార్థంగా మారింది. బీజేపీ, ఆప్?ను ఢీకొట్టే నాయకులను కాంగ్రెస్ పార్టీ తయారు చేయడంలో విఫలమవడం వల్ల హస్తినలో ఆ పార్టీ వేళ్లనుకోలేకపోయింది. దిల్లీలో ఆప్ విధానాలపై పోరాడక పోగా, కేంద్రంలో బీజేపీని ఢీకొట్టేందుకు ఆప్?తో చేతులు కలిపి, రాష్ట్రంలో మాత్రం ఆప్?ను తిట్టే కాంగ్రెస్? ద్వంద్వ వైఖరి ఓటర్ల నమ్మకాన్ని కోల్పోయేలా చేసింది. నాయకత్వలేమి, సంస్థాగత సమస్యలు కాంగ్రెస్? పతనానికి ఒకపక్క కారణాలైతే, ఎన్నికల్లో గెలిస్తే తమ ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో స్పష్టంగా చెప్పలేకపోవడమూ మరో కారణంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లోనూ షీలా దీక్షిత్ కాలంలో జరిగిన అభివృద్ధినే గొప్ప ఘనతలుగా చెప్పుకుంటూ ఓట్లు అడగడం రాజకీయ విశ్లేషకులను సైతం పెదవి విరిచేలా చేసింది. గత వైభవాలను చూపి ఓటర్లను ఆకర్షించలేమని, వచ్చే ప్రభుత్వం ఏం చేస్తున్నది మాత్రమే ఓటరు గమనిస్తాడని రాజకీయ ఉద్దండుల అభిప్రాయం. మహిళలకు 2500 రూపాయలు, 25 లక్షల ఆరోగ్యబీమా ఇస్తామని తాజా మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఓటర్లు పట్టించుకోని నేపథ్యంలో దేశ రాజధానిలో కాంగ్రెస్ పార్టీ మనుగడపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఒకపక్క ప్రధాని మోదీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ పార్టీలో యువరక్తం నింపుతు బలమైన పునాదులు వేసుకుంటుంటే, మరోవైపు హస్తం పార్టీ మాత్రం తన పార్టీని, కేడర్?ను పటిష్ఠం చేసే దిశగా అడుగులు వేయడంలో మిన్నకుండిపోయిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో దేశంలో ఏకఛత్రాధిపత్యం చేసిన కాంగ్రెస్ పార్టీ, తాజా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక స్థానంలో కూడా గెలవలేకపోవడం దాని ఫలితమే అని రాజకీయ వర్గాలు వెల్లడించాయి.

## రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

**హైదరాబాద్:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్




తెలంగాణ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. కానీ ఈరోజు రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో దరఖాస్తులను నిలిపివేసింది. కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల దరఖాస్తు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోని వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నిన్న శుభవార్త చెప్పింది. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు కూడా మీసేవ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ వేస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## రక్తదానం చేసిన యువకుడు



**బోథ్, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన మునిమాల సాయికుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మూత్రపిండల వైఫల్య కిడ్నీ బాధితునికి శనివారం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఒకసారి వివరాల్లోకి వెళితే దన్నూరు బి గ్రామానికి చెందిన యువకుడు గజ్జల శ్రీకాంత్ గత కొన్ని నెలలుగా మూత్రపిండాల వైఫల్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శ్రీకాంత్ ప్రతి మూడు రోజులకు ఒకసారి రక్త మార్పిడి డయాలసిస్ కోసం తరచుగా నిర్మల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చేయించుకుంటున్నాడు. ఈ సందర్భంగా మూత్రపిండాల వైఫల్యం ఒకవైపు రక్తహీనత మరోవైపుతో దీంతో ఆసుపత్రిలో రక్తమార్పిడి సమయంలో బాధితునికి అవసరమైన బ్లడ్ గ్రూప్ రక్తం సరిపడనంత లేక కొరతగా ఉండటంతో మునిమాల సాయికుమార్ అనే వ్యక్తికి సమాచారం అందించడంతో ఆ యువకుడు మానవతా దృక్పథంతో వెళ్లి రక్తదానం చేశారు. ముఖ్యంగా కిడ్నీ బాధితుడికి తన రక్తాన్ని అందించడం రెండోసారి అని తెలిపారు. ఇలా ఆపదలో తన ఒంట్లో ప్రవహించే సగం జీవన ధారను ఇచ్చి ఆదుకోవడం చాలా గొప్ప విషయమని గ్రామ యువత ప్రత్యేకంగా అభినందించారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపీ సోయం బాబురావు



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 8 :** బజార్ హత్నూర్ మండలం లో నీ చింతల్ సాంగీ గ్రామం లో ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు మాజీ ఎంపీ సోయం బాబురావు ప్రారంభం చేసి,అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో వున్నా క్రిడా కారులకు వెలుగు లో తీసుకొని వస్తామని క్రీడా రంగం తో మానసిక ఉల్లాసం ఉంటది అని అన్నారువారి వెంట బజార్ హత్నూర్ తాజా మాజీ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య,బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్కె పాండురంగ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకానిందే దినేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ మునేశ్వర్ నారాయణ, amc డైరెక్టర్ పోరెడ్డి నారాయణ,ఈర్ల శివుడు, మాజీ ఎంపీటీసీ సుంగన్న, గవ్వల దేవేందర్, బత్తిని కిసాన్, సూర్య వంశీ పండు,నైతం రమేష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పటేల్ మహాజన్ దేవరీ, తదితరులు పాల్గొన్నారు,

## రోడ్డు సౌకర్యం కల్పించాలి

**రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న మేషన్ కాలనీవాసులు**



**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి 8:** సిర్పూర్ టీ మండల కేంద్రం లోని మేషన్ కాలనీలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన రోడ్డు లేకపోవడంతో రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. రోడ్లపై నీరు నిలిచిపోవడం, నీరు నిలువ ఉండడంతో రోడ్లన్నీ బురదమయం కావడం వంటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాలనీలో నివసించే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల కాలనీలో అభివృద్ధి కూడా కుంటుపడింది. రోడ్డు సౌకర్యం లేక పోవడంతో,కొత్త ఇళ్లు నిర్మాణం చేపట్టాలన్న ప్రజలు వెనకడుగు వేస్తున్నారు.దీని వల్ల కాలనీ ఆర్థికంగాకూడావెనుకబడిపోయింది.ఈ సమస్య గురించి స్థానిక అధికారులకు అనేకసార్లు విన్నవించినా ఫలితం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి రోడ్లు వేస్తామని హామీ ఇచ్చి వెళ్తున్నారని, ఆ తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మేషన్ కాలనీలో రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర విస్తృత ఉపన్యాసం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం**

**హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల డిగ్రీ లైఫ్ సైన్సెస్ బిఎస్సి కెమిస్ట్రీ విద్యార్థులకు శనివారం ఉదయం కళాశాల కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకురి 'ఔషధాల తయారీ, వినియోగం, వివిధ రకాల ఔషధాలు, అవి పని చేసే విధానాలు, వాటి వల్ల కలుగు ప్రయోజనాలపై మరియు దుష్ఫలితాల'పై సిర్పూర్ కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇ.శారద గారిచే విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. విద్యార్థులు విస్తృత ఉపన్యాసం పట్ల అవగాహన చేసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది చాలా ఉపయోగకరమని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కొనియాడారు.ఔషధం నిత్యవసరంఎప్పటికప్పుడు మారుతున్న వాతావరణ, ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో ఔషధల వినియోగం అనేది ప్రపంచ మానవాళికి నిత్యవసరంగా మారిందని శారద వెల్లడించారు. కాబట్టి ప్రతి ఒక్కరు దీని పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్ వాడకం విషయంలో జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఔషధాల వినియోగం గురించి విద్యార్థులకు తెలియజేయాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇట్లాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, కెమిస్ట్రీ విభాగ అధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకురి, కెమిస్ట్రీ అధ్యాపకులు బుద్ధె వంశీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# నర్సరీలు సందర్శించిన అదనపు కలెక్టర్.







**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 08 ( ప్రజాజ్యోతి ):** వనమ హోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్ ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా..

**భైంసా లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత.**

**పీడీఎస్ బియ్యం వ్యాపారుల గుండెల్లో రైళ్లు.. పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసే సన్నగా చేసి అమ్మే వ్యాపార లింకులను ఛేదించిన జిల్లా పోలీసులు.**

**362 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడి**



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 08 ( ప్రజాజ్యోతి ) :** శుక్రవారం రాత్రి సుమారుగా 9 గంట ప్రాంతం లో భైంసా లోని నిర్మల్ ఎక్స్ రోడ్ వద్ద కారు మలుపు తిరుగుతూ ఉండగా మహారాష్ట్ర వైపు నుంచి నిర్మల్ వైపుకు వస్తున్నటువంటి 12 టైర్ల పెద్ద లారీ దాని లోపల ఎక్కువ మొత్తంలో ఉన్న సరుకు తో దానిని ఢీ కొట్టి ఆగిపోవడం జరిగింది. అట్టి కార్ యజమాని భైంసా లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా సమాధానాలు చెప్పటం వల్ల జిల్లా ఎస్పీ కి సమాచారం అందించిన భైంసా పోలీస్ సిబ్బంది. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఊటా ఉటిన ఒక ప్రత్యేక టీం నీ భైంసా కి పంపటం జరిగింది. ప్రత్యేక టీం ఎస్పీ సూచనల మేరకు దానిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి అది పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా చేసినవిగా గుర్తించారు. ఎస్పీ గారి సూచనలతో మొత్తం 362 సంచుల్లో ఉన్న 36 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నిర్మల్ జిల్లాలో గ్రామాల నుండి పీడీఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సగటం లేదు అని మహారాష్ట్ర లో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిరిగి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు. వీరి పైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని తెలిపారు.ఈ కేసు లో ఇంకా లోతుగా విచారణ కోసం భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ నీ నియమించి దీని వెనుక ఎవరున్నారో తెలుసుకుని కేసు చేయటం జరుగునని తెలిపారు. చాకచక్యంగా వ్యవరించిన ప్రత్యేక టీం లో పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు

## క్రీడా పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం నెంబర్ వన్ గ్రౌండ్లో బిఆర్ఎస్ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 2రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది,ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ టాస్వేసి, క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహభావాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన సబ్బని అరుణ్ కుమార్ కు అభినందనలు తెలియజేస్తూ ముందు ముందు ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలని, యువతను ఏకతాటిపై నడిపించాలని,గెలుపోటములు సహజమని ఎవరు గెలిచినా, ఓడిన నిరుస్తాహపడద్దని స్పోర్టివ్ గా తీసుకోవాలని, ఈ పోటీల్లో పది జట్లు పాల్గొన్నాయని, బహుమతులు కూడా అందజేస్తున్నారని, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసారని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సబ్బని అరుణ్ కుమార్ ను అభినందించినారు, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ , బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ , కొమ్మెర లక్ష్మణ్ , నాయకులు మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్, గుడిసెల మనోహర్, ఆకుల సాయి, రంగం మహేష్, సంభోజి సురేష్, ఆర్గనైజర్ ఆవుల మంజు కిరణ్, బండారి రవీందర్, రాకేష్, అన్వేష్, అభి, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కంపెనీ నూతన భవనం ప్రారంభం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాలెక్స్ ఏరియాలో ఓ ఐటీ కంపెనీ నూతన భవనాన్ని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. శనివారం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్టే రత్నాకర్ తో కలిసి నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాలకు పరిమితమైన ఐటీ కంపెనీ బెల్లంపల్లిలో స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి) :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలుపుతున్న ఎంసీపీఐయు పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయం అని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ అన్నారు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీల లాంటి కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించాలని కనీసం గతంలో కేటాయించిన విధంగా నైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి వెన్నుముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టి ఎక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారని పంటల ధరలను నియంత్రణకు బడ్జెట్ కేటాయింపు లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు కార్పొరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉన్నదని, ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని అన్యాయానికి వివక్షతకు గురి చేశారని రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒరిగింది సోనియమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని, ఇలాంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి, ఆరేపల్లి రమేష్, తొగరి రాహుల్, ధోనే కృష్ణ, ఆకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కిరిడీ పంచాయితీని పట్టించుకోని ప్రభుత్వము

**మా పల్లెకు మట్టి రోడ్డే దిక్కాయే**

**సాక్షాత్తు కలెక్టరేట్ వరకు పాదయాత్రగా వెళ్లి పల్లె రోడ్ల పరిస్థితి వివరించిన పట్టించుకోని పరిస్థితి**

**ప్రస్తుతం జరగనున్న స్థానిక ఎన్నికలను బహిష్కరించి ప్రజా పోరాటాలకు సిద్ధం**








**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీకి నే టికి కూడా సరైన రోడ్డు లేక ఇబ్బందుల్లో ప్రజలు ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా మా పల్లె మట్టి రోడ్లు మారేది ఎన్నడు? ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం కిరిడీ గ్రామపంచాయతీకి నేటికి కూడా సరైన రోడ్డు లేకపోవడం ఆశ్చర్యకరం ఎన్నికల సమయంలో నాయకుల ప్రచార సందర్భాల్లో తప్ప మరెప్పుడూ కిరిడి పంచాయితీ రోడ్ల పరిస్థితి పై మాట్లాడిన సందర్భాలు కానరాదాయే అప్పుడప్పుడు మండల జడ్పీ జిల్లా జడ్పీ సమావేశాలలో మాట్లాడడమే తప్ప ఖిరిడీ గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు వేసింది లేదు అంటే చట్ట సభల్లో మాట్లాడిన పరిష్కారం కాకపోతే ఇంకెందుకు చట్టసభలు చట్టసభల పేరుతో ప్రజాధనాన్ని ఖూనీ చేయడమే న ప్రజా సమస్యల పరిష్కార దిశకు సభలు సమావేశాలు లేకపాయే ప్రభుత్వ పాలన పంచాయితీ వ్యవస్థ పై విసుకెక్కిపోతున్న రన్న సందేహం లేకపాయే ఎన్నికల సమయంలో ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి ఎన్నికలు నిర్వహించి పంచాయతీ వ్యవస్థను గ్రామాల్లో నిర్మించి స్థానిక గ్రామపంచాయతీ ల సమస్యల పరిష్కార దిక్కు ఉండాలే కానీ ఇందుకు భిన్నంగా పంచాయతీ ఎన్నికలు అంటేనే పవ్వా లిక్కర్ మరియు పైసలతో పంచాయితీ ఎన్నికల పండగలాగా మారినా నేడు అన్న చందంగా మారిపోయే ఈ వ్యవస్థ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానికులు ఇప్పటికైనా ఖిరిడి గ్రామా పంచాయితీకి బీటీ రోడ్డు మంజూరు చేయాలి నూతన ప్రభుత్వం ఖిరిడీ గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు వెంటనే వేసి పంచాయితీ రహదారి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేనిపక్షంలో ప్రస్తుతం జరగనున్న స్థానిక ఎన్నికలను బహిష్కరించే ఆలోచనలో లేకపోలేదు ప్రభుత్వం ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పునర్ పరిశీలన చేస్తూ ప్రజా సమస్యలను తీర్చాలని కోరిన స్థానికులు

# ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ





**గద్వాల ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ (రెవెన్యూ),నర్సింగరావు(ఎల్ బి),కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు తెలిపారు.శనివారం ఐ డి ఓ సి లోని కాన్ఫరెన్స్ హాల్ నందు సంఘాల బలోపేతానికి సి ఆర్ పి వ్యూహం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సంఘాల శక్తిని పెంచడం,సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం,మరియు స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా(సి ఆర్ పి) కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సంబంధిత గ్రామాలకు వెళ్లి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.గత విజయాలను పంచుకోవడం,గ్రామాల్లో తలెత్తే చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో సహాయం చేయాలన్నారు.సంఘాలలో సభ్యత్వాన్ని పెంచడంతో పాటు సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడం వలన గ్రామాల్లో సామాజిక చైతన్యం పెరుగుతుందని అన్నారు.సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక వనరులు పెరుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీడి నరసింహులు,మహిళా సంఘాల అధ్యక్షురాలు సంగీత, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషిచేయాలి

### –కలెక్టర్ బాధావత్ సంతోష్





**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** గ్రామాలలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ భవనంలో నాగర్ కర్నూలు జిల్లాలోని మహిళా సంఘాల బలోపేతానికి పనిచేసే గ్రామస్థాయి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు,నూతనంగా సి ఆర్ పి లకు ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు ప్రణాళిక బద్ధతతో పనిచేసి స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలన్నారు.ఉమ్మడి మహబూబ్నగర్,ఖమ్మం,వరంగల్ జిల్లాల నుంచి వచ్చి నాగర్ కర్నూల్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు నాయకత్వ,పారిశ్రామిక,ఆర్థిక స్వలం భన దిశగా అడుగులు వేసేలా కృషి చేయాల్సిన బాధ్యత,కర్తవ్యంగా భావించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మహిళ సంఘాల ఏర్పాటు ప్రోత్సాహం బలోపేతం చేయడానికి జిల్లాలోని కేటాయించిన మండలాల్లోని ఆయా గ్రామాలకు వెళ్లి అవగాహన శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు.జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని,తెలంగాణ ప్రభుత్వం మహిళలు అభ్యున్నతి సాధించడానికి అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందిస్తుందని,విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్లు,సహాయక సంఘాలకు క్యాంటీన్లు ఏర్పాటుచేసి మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.ముఖ్యంగా ప్రతి మహిళా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు,పొదుపు అప్పుల మంజూరు అప్పుల వసూళ్ల శిక్షణ పొందిన బుక్ కీపర్ చేత సమర్థవంతంగా పుస్తక నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్నగర్,వరంగల్ జిల్లాల నుండి సరైన సిఆర్పిలు తమ అభిప్రాయాలను దేశంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన శిక్షణ సేవలను ఈ సందర్భంగా పంచుకున్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల్లో భాష నేర్చుకుని స్వయం సహాయక సంఘాలకు వారి భాషలోనే శిక్షణ అందించడం జరిగిందని కలెక్టర్ కు సిఆర్పిలు వివరించారు.ఈ శిక్షణ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చిన్న ఓబులేసు,డిఆర్డిఏ అదనపు పిడి.లక్ష్మీనా రాయణ,గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యం

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

### అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ప్రారంభమైన మేఘ సర్జికల్ రెండో క్యాంప్







**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** అచ్చంపేట నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతంలో జీవిస్తున్న పీడిత, తాడిత లేదా మధ్య తరగతుల ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రాణాలు కాపాడడమే తమ ఏకైక లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో రెండవ మెగా సర్జికల్ క్యాంపు సూపర్డెంట్ ప్రభు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, జిల్లా ఉన్నత అధికారి రామకృష్ణ తో కలిసి సర్జికల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జూన్ 2024 లో కూడా మొదటి విడత సర్జికల్ క్యాంపులో 768 కి పైగా ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా చేయడం జరిగిందని. 45 రోజుల క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 8న మళ్లీ రెండో విడత సర్జికల్ క్యాంప్ ప్రారంభించి, వచ్చిన రోగులకు ఎలాంటి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రోగులకు ఉచిత శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రోగి వెంబడి వచ్చిన ఇద్దరికీ అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా రెండో మేఘ సర్జికల్ క్యాంపు ఈ ప్రాంత అన్ని మండలాల ప్రజలు ఉపయోగి ంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం రెండో విడత సర్జికల్ క్యాంప్ ప్రారంభం అయిందని తద్వారా రోగులు తమ పేర్లను అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేసుకుని శాస్త్ర చికిత ్సలు నిర్భయంగాచేయించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా క్యాంప్ ను జిల్లా వైద్యాధికారి స్వరాజ ్యలక్ష్మి వచ్చి సర్జికల్ క్యాంపులో పరిశీలించడం జరిగింది.ో డిప్యూటీ తారా సింగ్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు ఆర్ఎంఓ రామకృ ష్ణ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ మహేష్ డాక్టర్ తేజస్విని ఇతర డాక్టర్లు పా రామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో " రస్సెల్స్ వైపర్" పాముల కలకలం

### –కలెక్టరేట్ లో రెండు, రవితేజ స్కూల్ వెనకాల మరొకటి పట్టివేత

### స్నేక్ క్యాచర్ సహాయంతో పట్టివేత

### అడివిలో వదిలి వేత

### వంశీని అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ప్రాంగణంలో శనివారం ఉదయం "రస్సెల్స్ వైపర్' పాములు కలకలం రేపిన ఘటన చోటు చేసుకుంది. భవన ప్రాంగణంలో పచ్చదనం కోసం ఏర్పాటుచేసిన మొక్కల మధ్య రెండు పాములను గుర్తించి కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్నేక్ క్యాచర్ తెప్ప వంశికి సమాచారం ఇవ్వడం తో స్టిక్ తో అక్కడికి చేరుకొని పాములు పట్టుకున్నాడు. అప్పటివరకు అందరూ కొండచిలువలుగా భావించిన అవి రస్సెల్స్ వైపర్" అనే జాతికి చెందిన విషపూరితమైన పాముగా స్నేక్ క్యాచార్ వంశీ తెలిపాడు. అనంతరం పట్టుకున్న పామును ప్లాస్టిక్ డబ్బాలలో బంధించి సురక్షితంగా బుద్ధారం గండిఅడవిలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా స్నేక్ క్యాచర్ తెప్ప వంశి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రస్సెల్స్ వైపర్" జాతికి చెందిన పాములు మనుగడ సాధిస్తున్నాయని ఇవి అనేక ప్రాంతాలలో నిత్యం కనిపిస్తున్నట్లు వంశి తెలిపాడు. నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం పట్టుకున్న రెండు పాములు ఒక మగ ఆడదిగా ఆయన వివరించారు. మేటింగ్ సమయంలో ఈ పాములు కలిసి ఉంటాయని వివరించాడు. మరొక ఇదే జాతికి చెందిన పామును హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్దగల రవితేజ పాఠశాల వెనుక భాగంలో శరత్ బాబు అనే వ్యక్తి ఇంట్లో పామును కూడా పట్టుకోవడం జరిగిందని వంశీ తెలిపాడు. నాగర్ కర్నూల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఇలాంటి పాములు కనిపిస్తే వాటికి హాని కలిగించకుండా తమకు(9703476691) నెంబర్ కు సమాచారం అందిస్తే వాటిని సురక్షితంగా పట్టుకొని అటవీ ప్రాంతాలలో వదిలిపెట్టడం జరుగుతుందని వంశి వివరించారు.



**వంశీని అభినందించిన కలెక్టర్...** కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రెండు విషపూరితమైన పాములను పట్టుకొని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టిన తెప్ప వంశీని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తన ఛాంబర్ లో అభినందించారు. ఆయనతోపాటు అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సుమన్ కూడా స్నేక్ క్యాచర్ గా అనేక పాములు పట్టుకున్నట్లు వంశీ తెలిపారు. మహమ్మద్ మాసూమ్ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత:ఏఎస్ఐ అంజిలయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి08:** నారాయణపేట జిల్లా కేంద్రంలో అప్పిరెడ్డిపల్లికి చెందిన అనంత య్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి సుభాష్ రోడ్ లో రేకుల షెడ్డులో నిల్వ చేస్తుంటే టాస్క్ ఫోర్స్,నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 20 బ్యాగ్ లు 10 క్వింటాళ్ల రేషన్ బి య్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి కాలప్ప గారి పంచనామా అనంతరం అనం తయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అంజిలయ్య తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన,రవాణా చేసిన,ఇతరుల అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వం

### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి

### ఢిల్లీలో బిజెపి గెలుపు పై హర్షం



**అడ్డాకుల, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం " ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి సత్తా చాటిందని గుర్తు చేశారు. బిజెపి గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ, డిల్లి రాష్ట్రాలలో పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పారని, దేశంలో ప్రాంతీయ పార్టీల కంటే జాతీయ పార్టీలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న లోకల్ బాడీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్ని కలలో బిజెపి సత్తా చాటుతుందని గుర్తు చేశారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికలకు జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని, ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని కోరారు.

# మహిళలకు గొప్ప వరం-మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్



### గద్వాల్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్

### రెండు సంవత్సరాలకు గాను ఆకర్షణీయమైన వడ్డీ రేటు

**గద్వాల ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** గద్వాల స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో శనివారం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్(యం.యస్.యస్.సి) ఖాతాకు సంబంధించిన కర పత్రాలు,గోడ పత్రికలను మహిళా ఉద్యోగి ఐనా కె.కళావతి పోస్ట్మాస్టర్ గద్వాల హెచ్.ఓ చేతుల మీదగా జారీ చేయడం జరిగిందని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సైదా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.యం.యస్.యస్.సి ఖాతా 2023 సంవత్సరపు కేంద్ర బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పొదుపు పథకం ప్రత్యేకంగా మహిళాల కోసం ప్రవేశపెట్టబడింది.ఈ పథకానికి కనీస పెట్టుబడి రూ.1000లు,గరిష్టంగా రూ.200000లు(రెండు లక్షల) వరకు పెట్టుబడి చేసుకోవచ్చు. ఈ పథకానికి రెండు సంవత్సరాల పెట్టుబడి గాను ప్రస్తుత ఆకర్షణమైన వడ్డీ రేటు7.5 శాతం గా ఉన్నది.ఈ ఖాతా మహిళలకు రక్షణ కల్పించడం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది.కావున ఇట్టి ఖాతాలో మహిళలు ఖాతా తెరుచుటకు ఆఖరి తేదీ 31 మార్చ్ 2025 వరకు గడువు ఉన్నది.కావున మహిళా సోదరీమణులందరూ ఇట్టి తపాలా శాఖ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్.సైదా నాయక్ తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు ఒక ప్రకటనలో తెలియజేసినారు.ఈ యం.యస్.యస్.సి ఖాతా కరపత్రాలు గోడ పత్రికలు జారీ కార్యక్రమంలో మద్దమ్మ ఎంటీఎస్,బుజ్జి డాక్ సేవక్,రాజశేఖర్ పి.ఏ,బసంత్ రెడ్డి డి.పి యం,సుబ్రహ్మణ్యం పి.ఏ,ప్రశాంత్ పి.ఏ,మైసయ్య పి.ఏ,భాను ప్రసాద్ పి.ఏ,జగదీష్ డాక్ సేవక్,ఇస్మాయిల్ డాక్ సేవక్ గద్వాల్ ప్రధాన తపాలా కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





### – ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. యువకులు ఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో గల కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు హసీనాతో శిక్షణ కేంద్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతంలో రామానంద తీర్థ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కేంద్రంను ఏర్పాటు చేశారని, తదనంతరం తామే కొనసాగిస్తూ నేటి వరకు 2 నుంచి 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణను ఇచ్చామని..ప్రస్తుతం ఈ కేంద్రంలో 30 కుట్టుమిషన్లు ఉన్నాయని ఇందులోను ఆత్యాధునికంగా లోడింగ్, కాలర్, కాజా, బటన్, కుట్లను కుట్టేందుకు సైతం మిషన్లు ఉన్నాయని ఆమె తెలిపారు.ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు దీటుగా తాము కూడా డ్రస్సులు కుడుతున్నామని..తమకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు.ఇందుకు సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహిళలకు హామీ ఇచ్చారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

### – జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి):** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్పర్సన్ హోదాలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ లతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కోలో గుర్తింపు పొందే స్థాయికి తీసుకోరావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కూడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాలయం పునరుద్ధరణకు చెప్పట్టాల్సిన పనులు, కావలసిన



నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏకవీర దేవాలయం సమీపంలో ఉన్న ప్రాశస్త్యం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గల 20 ప్రాంతాలలో ఐదు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం పర్యాటక రంగం ప్రోత్సహిస్తున్న హోమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటుచేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ, జిడబ్ల్యూఎంసి, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొన్న ముల్కనూర్ సొసైటీ రైతులు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ హైటెక్ సిటీలో నిర్వహిస్తున్న కిసాన్ అగ్రి మేళ లో ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ పరిధిలోని రైతులు శనివారం ఫిబ్రవరి 8 నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తున్న వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇందులో వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో పురోగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుడికందుల శంకరయ్య, రఘునాయకుల బుచ్చిరెడ్డి, జిమ్మల రవీందర్ రెడ్డి, వోలాద్రి లక్ష్మారెడ్డి, ఎలబోయిన రాజు, మోహన్, రేణ ప్రవీణ్, మాజీ డైరెక్టర్ గద్ద ఐలయ్య, అప్పని కొమురెల్లి తదితర రైతులు, వ్యవసాయ అధికారులు స్వామిరావు, సాయి కృష్ణ, సాయికిరణ్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఢిల్లీ విజయోత్సవ సంబురాలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 08, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఢిల్లీ విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. శనివారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఢిల్లీ లో అత్యధిక సీట్లు గెలుపొందిన సందర్భంగా సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వికసిత భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు ఆప్ పార్టీని చీపురుతో సహా ఊడ్చేశారన్నారు. తెలంగాణ, కర్ణాటక లో కాంగ్రెస్ పాలనను చూసి గుండు సున్నా కే పరిమితం చేసి చీకొట్టిన ఢిల్లీ మేధావులు మరియు ఓటరు మహాశయులు ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి తోనే మనమంతా.. మన నరేంద్ర మోడీ తోనే మేమంతా అని చాటిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో పాత బస్టాండ్ సెంటర్ లో ఈ రోజు ఢిల్లీ ఫలితాలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో ఉండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా మండల బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు ఏ ఎన్నికల్లో నైనా భారతీయ జనతా పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, దామెర అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, బూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి, మాదిరెడ్డి సురేందర్, బూర రామనాథం, పాయిరాల రాజేందర్, పీసాల సాంబయ్య, టెంకురాల రామారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు,




**శాయంపేట ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలలో బిజెపి పార్టీ అత్యధిక మెజారిటీ తోటి గెలిచిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాంబులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలోని ప్రజలు చాలా వివేకవంతులని అవినీతి రూపుమాపుతానని చెప్పి అదే అవినీతిలో కూరుకుపోయిన అమ్మ ఆద్మీ పార్టీ అధినేత కేసుల వరకు బుద్ధి చెప్పారని ఎన్నో దొంగ హామీలు ఇచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీకి అక్కడ ఒక్క సీటు ఇవ్వకపోవడం అక్కడి ప్రజల వివేకానికి నిదర్శనమని రానున్న రోజులలో కూడా తెలంగాణలో ఇదే రకమైన ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ అమ్ ఆద్మీ పార్టీ గుర్తు అయినటువంటి చీపుతోనే అక్కడి ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని ఉండకుండా ఊడ్చిపారేసారని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈ దేశాన్ని ఢిల్లీ రాష్ట్రాన్ని పాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆడ ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అర్థం అవుతుందని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి అక్కడికి పోయి కూడా ఇక్కడ ఇచ్చినటువంటి దొంగ హామీలతోటి అధికారంలోకి రావాలని ఇచ్చినా కూడా అక్కడి ప్రజలు నమ్మకపోవడం కాక వారికి ఒక్క సీటు ఇవ్వలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఉప్పు రాజు, సీనియర్ నాయకులు కోమటి రాజశేఖర్, భూతం తిరుపతి, బత్తుల రవి, ఆనుమండ్ల రమేష్ రేణికుంట్ల చిరంజీవి, మేకల సుమన్, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, పైడిమల్ల సుధాకర్, గాదే సుధాకర్, కన్నబోయిన రమేష్, కుక్కల సతీష్, బండి ప్రవీణ్, బత్తుల రాజేష్, మోరే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## నగదు చోరీ కేసులో నిందితుడి రిమాండ్..

**దామెర, ఫిబ్రవరి 08, (ప్రజాజ్యోతి):** దామెర మండల కేంద్రంలో నగదు చోరికి పాల్పడిన నిందితున్ని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. మండల కేంద్రానికి చెందిన వర్కుటి వీరస్వామి శుక్రవారం ఇంటికి తాళం వేసి ఓ వివాహానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి.. ఇంటి తాళం పగుల గొట్టి ఉంది. ఇంట్లో బీరువా తాళం పగుల గొట్టి 80వేల నగదు అపహరించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు. దామెర గ్రామానికి చెందిన సుకుమార్ పై అనుమానంతో విచారణ జరుపగా నిందితుడు దొంగతనానికి పాల్పడినట్టు అంగీకరించాడు. నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా జడ్జి రిమాండ్ విధించారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలు, బెదిరింపు రాజకీయాలు తప్ప నీకేం తెలుసు.




బి.ఆర్.ఎస్ మండలపార్టీ అధ్యక్షులు నాయక్ ఎంపీపీ అనిమిరెడ్డి.

**రాయపర్తి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి. :** డబ్బులకు అమ్ముడుపోయే నువ్వా? దయాకర్ రావు గురించి మాట్లాడేది. ఇంతకాలం దయన్న పక్కన ఉన్నావని నీకు గౌరవం ఇచ్చాం. బ్లాక్మెయిల్ రాజకీయాలు, బెదిరింపు రాజకీయాలు తప్ప నీకేం తెలుసు. కనీసం డైరెక్టర్గా కూడా గెలవలేని నువ్వు రాజకీయాలలో ఏమి అనుభవం ఉన్నదని అంటున్నావా. బ్లాక్మెయిల్ రాజకీయాలు బెదిరింపు రాజకీయాలకు పాల్పడే నీకు ఏం రాజకీయం తెలుసని బి .ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాయక్ మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి అన్నారు. శనివారంరాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి పాల్గొని మాట్లాడుతూప్రతీ ఎలక్షన్లో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే నువ్వా ఈ రోజు మాట్లాడేది. కనీసం డైరెక్టర్ గా గెలవలేని నువ్వు ఎమీ రాజకీయ అనుభవం ఉంది అని మాట్లాడుతున్నావ్. డబ్బులకు అమ్ముడు పోయే నువ్వా దయాకర్ రావు గురించి మాట్లాడేది. ఇన్ని రోజులు దయన్న పక్కన ఉన్నావనే నీకు మర్యాద ఇచ్చాము. తప్ప నువ్వు రాయపర్తి మండలానికి ఒరగబెట్టింది ఎం లేదు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు బెదిరింపు రాజకీయాలు తప్ప నీకు ఎం తెలుసు. నువ్వు ఒక కోవర్ట్ అనే విషయం లో జంగా రాఘవ రెడ్డి వార్నింగ్ ఇచ్చి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ బైకాట్ చేయగా బి.అర్.ఎస్ పార్టీ అధికారంలోకి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి అయ్యాక ని సేఫ్టీ కోసం బి.ఆర్.ఎస్ పార్టీ లోకి వచ్చిన సంగతి అందరికి తెలుసని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పా

## డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అరెస్ట్



–ఏసీబీ కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

–రెండో రోజు కొనసాగిన సోదాలు

–వరంగల్ డిటిఓ లక్ష్మీపై బదిలీ వేటు

వరంగల్ డిటివోగా శోభన్ బాబుకు ఇన్చార్జ్

**హసన్ పర్తి, ఫిబ్రవరి–08(ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ పై అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఆయన నివాసం ఉంటున్న హనుమకొండ జిల్లా పలివేల్పుల లతో పాటు, ఆయనకు సంబందించిన బంధువుల ఇండ్లలో (హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్ ) మూడు చోట్ల గురువారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఏక కాలంలో సోదాలు కొనసాగాయి. శుక్రవారం కూడా అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాలలో హైదరాబాదులోని విల్లాలతో పాటు, పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను, కీలక పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ ఏసీబీ డిఎస్పి సాంబయ్య నేతృత్వంలోని ఏసీబీ అధికారులు హనుమకొండలో ఈ సోదాలు చేపట్టారు. అక్రమాస్తులు కలిగి ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణ తర్వాత ఏసీబీ అధికారులు శ్రీనివాస్ ను అరెస్టు చేశారు. అనంతరం శ్రీనివాస్ ను ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో విచారణను ఇంకా లోతుగా పరిశీలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

**వరంగల్ రవాణా శాఖ ఆఫీసు ప్రక్షాళన దిశగా ప్రభుత్వం:**

వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. హనుమకొండ డిటిసి శ్రీనివాస్ ఇంట్లో ఏసీబీ దాడులు జరిగిన అనంతరం, డీటీసీ అరెస్టు తర్వాత వరంగల్ రవాణా డీటీవోగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపై ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు. ఆమెను హైదరాబాద్ కమిషన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ ఇన్చార్జ్ డిటిఓగా వరంగల్ జిల్లా ఎంవిఐ శోభన్ బాబుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## బడ్జెట్ వ్యతిరేక ధర్నాను జయప్రదం చేయండి

ఫిబ్రవరి 10న చలో ఇందిరాపార్క్

ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకుడు బొల్లం అశోక్



**తొర్రూరు, ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి ) :** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూర్ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల ముఖ్య నాయకుల సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సోమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసింది. ఎరువుల సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమైందని, రైతుల ఆత్మహత్యలు నివారించడానికి రుణ విమోచన చట్టం ప్రకటించలేదు, రుణమాఫీ మాటే ఎత్తలేదనీ, 2 లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించి, కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని వారు కేంద్ర ప్రభుత్వాన్నిఎద్దేవా చేశారు. భారతీయ భీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐ ప్రకటించి విదేశీ కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం నిసిగ్గుగా సిద్ధమైందని వారు ఈ సందర్భంగా అన్నారు. విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల పొదుపును స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పుజెప్పడం దేశభక్తి కాదు విదేశీ భక్తి అని వారు ఎద్దేవా చేశారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదల గాని బడ్జెట్లో ఎటు పార్టీ ప్రతిపాదనలు లేవు పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు చేయాలని సరళీకృత విధానాలు అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించడం దుర్మార్గమని వారు అన్నారు. 16% జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం ఐదు శాతం .,15% ఉన్న మైనార్టీల సంక్షేమానికి 0.05% మాత్రమే బడ్జెట్లో నిధు లు కేటాయించి చేతులు దులుపు కున్నదని, బీసీ సంక్షేమం ఊసే లేదు. స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వృత్తులకు కూడా బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ స్కీములకు ఎలాంటి నిధులు కేటాయించకుండా బడ్జెట్ ముగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్పొరేట్ల సంక్షేమం కోసం కాకుండా, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే బడ్జెట్ కావాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ఇందిరాపార్క్ ముందు జరిగేటువంటి ధర్నాకు అన్ని రంగాల కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యకుబ్, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మార్క సాబయ్య, పిఎన్ఎం మండల కార్యదర్శి బోర స్వామి, కెవిపిఎస్ మండల కార్యదర్శి డోనక దర్గయ్య, కేజికేస్ మండల నాయకులు దొమ్మటి సోమయ్య, సాయిమల్లు, సుధాకర్, తిమ్మిడి రవి పాల్గొన్నారు.

## ఎడారిలా మారిన డి -9 దేవాదుల

చెట్ల పొదలు పూటిక తో నిండిన కాలువ

దశాబ్ద కాలంగా ఒకే కాంట్రాక్టర్ అగ్రిమెంట్

సాగునీరు వదలాలని ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

**వర్ధన్నపేట ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి ):** ఎడారిలా మారిన డి-9 దేవాదుల కాలువ, ఎండిపోతున్న పంట చేనులు, నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు. గత 15 సంవత్సరాలుగా ఒకే వ్యక్తి కాంట్రాక్టర్ గా కొనసాగుతున్న వైనం. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఎండిపోతున్న పంటలు, ఆయకట్టు రైతుల ఆరోపణ. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద, కడారి గూడెం గ్రామ రైతులు యాసింగి వేసిన పంట పొలాలు వరి, మొక్కజొన్న ఇతర పంటలు సాగునీరు అంధక ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లంద, కడారి గూడెం గ్రామానికి తూర్పు దిక్కున ఎస్సారెస్పీ కాలువ పుష్కలంగా జలకళలాడుతూ పచ్చడి పంటలు కళకళలాడుతున్నాయి. పడమర వైపు దేవాదుల కాలువ ఎత్తిపోతల పథకం



ద్వారా గత 15 సంవత్సరాల క్రితం కాలువ తవ్వి వదిలేశారు . దేవాదుల కాలువ మొత్తం చెట్ల పొదలతో పూడికతో నిండి అస్తవ్యస్తంగా తయారయింది. గత పది సంవత్సరాల కాలం నుండి నీళ్లు వదిలిన దాఖలాలు లేవు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి కాలువ ద్వారా గర్మిళ్లపల్లి, ఉడుత గూడెం, లింగమోరి గూడెం, నందనం, రాంనగర్ ,కక్కిరాలపల్లి, ఇల్లంద ,కడారి గూడెం, వరకు సాగునీరు అందించాలి. కాని కాలువ, చెట్ల పొదలతో నిండిపోవడంతో గేట్లు ఎత్తిన సాగునీరు రాకపోవడంతో అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం తో గర్మిళ్లపల్లి వరకు నీళ్లు రాగానే అక్కడి రైతులు కాలువను అడ్డంగా జెసిబి లతో తొవ్వడం వలన అక్కడే నీటి సామర్థ్యం ఆగిపోతుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు రైతుల పంట చేను ఎండిపోతున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక రైతన్నలకు భారీ నష్టం వాటిల్లుతుందని అన్నారు. కాలువ కెపాసిట్ 30% ఉన్న , కేవలం 10 శాతం నీళు వదలడం వల్ల చివరి ఆయకట్టు వరకు సాగునీరు రావడం లేదని రైతుల ఆరోపణ. 18 కిలోమీటర్లు సాగునీరు పంట పొలాలకు అందించడానికి ఎస్టిమేషన్ ద్వారా కాలువలు తోవ్వి కేవలం రెండు కిలోమీటర్ల వరకే సాగునీరు అందిస్తున్నారు. ఫీల్డ్ ఛానల్ లేవు, పొలాలకు కాలువలు లేవు, డ్యామేజ్ గేట్ వాళ్లు, 18 మైనర్లు సామర్థ్యం గల డి -9 దేవాదుల కాలువ పూటికతీతపై ప్రభుత్వం దృష్టి సారించి రైతులకు సాగునీరు వదలాలని ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ను రైతులు వేడుకుంటున్నారు...

# పంచాయతా.. పరిషతా?

**'స్థానిక' ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ**
**పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు**
**రిజర్వేషన్లు తేలకపోవడంతో హైరానా**
**ఏర్పాట్లలో బిజీగా జిల్లా యంత్రాంగం**




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలైనా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. తొలుత గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు షెడ్యూల్ ను ప్రకటిస్తుందా? అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిన నేపథ్యంలో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా కొత్తగా రిజర్వేషన్లు ఖరారు చేస్తారా? అనే దానిపై గ్రామాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. పోటీకి సై అంటున్న ఆశావహులు మాత్రం ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమవడం తో పల్లెల్లో రాజకీయ సందడి కనిపిస్తోంది..

**అధికారుల ముమ్మర కసరత్తు...**పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసి ఏడాది దాటింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ముగిసి ఏడు నెలలైంది. ఇప్పటివరకు ఎ న్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. అయితే ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించిన ప్రభుత్వం ఆ దిశగా ఈసీకి తగు సూచనలు చేసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పంచాయతీ, పరిషత్ ఎన్నికల నిర్వహణ దిశగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామపంచాయతీలు, వార్డుల వారీగా పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బ్యాలెట్ బాక్స్ లను పంచాయతీలలో సిద్ధం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగుల జాబితాలను సిద్ధం చేయడంలోనూ నిమగ్నమయ్యారు, అలాగే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల ప్రక్రియనూ ప్రారంభించారు. ఓటర్ల జాబితాను సిద్ధం చేసిన అధికారులు పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బందిని గుర్తించే పనిలో నిమగ్నయ్యారు. ఈ రెండు ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం జిల్లా పరిషత్ కార్యాలయంలో కసరత్తు కొనసాగుతోంది. ఏకకాలంలో ప్రక్రియ. సాగుతుండటంతో తొలుత ఏ ఎన్నికలు నిర్వహిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 15వ తేదీలోపు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందనే ప్రభుత్వ సంకేతాల నేపథ్యంలో ఏ ఎన్నికలు ముందు నిర్వహిస్తుందో.. స్పష్టతనివ్వకపోవడంతో అంతగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది

**రిజర్వేషన్లపై వీడని ఉత్కంఠ...**పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు ఓవైపు అధికారులు యుద్ధప్రాతిప దికన కసరత్తు చేస్తుంటే.. మరోవైపు కీలకమైన రిజర్వేషన్లపై ఇంకా ఉత్కంఠ వీడటం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక కులగణన చేపట్టడంతో పాటు బీసీ కమిషన్, డెడికేషన్ కమిషన్ ను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో బీసీల స్థితిగతులను అధ్యయనం చేయించింది. అయితే ఇటీవలే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసింది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు పెరుగుతాయా? తద్వారా అన్ని సామాజిక వర్గాల రిజర్వేషన్లు మారే అవకాశం ఉందా? అనేదానిపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ప్రస్తుతం పల్లెల్లో ఎక్కడ నలుగురు కలిసినా దీనిపైనే చర్చించుకుంటున్నారు. రాజకీయ నాయకుల అభిప్రాయాల ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచితే 50 శాతం దాటే అవకాశం ఉన్నందునా రిజర్వేషన్ల పెంపు ప్రస్తుతం సాధ్యపడకపోవచ్చని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త రిజర్వేషన్ల ప్రకారం ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా? లేదా పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్తుందా.? అనే దానిపై అంతటా ఆసక్తి నెలకొంది. దీనిపై మరో రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**గ్రామాల్లో ఎన్నికల సందడి....**పంచాయతీ, పరిషత్ ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. పల్లె పోరులో తమ సత్తాచాటాలని భావిస్తున్న ఆశావహులు పోటీకి సై అంటున్నారు. రిజర్వేషన్లు తేలకపోవడంపై కాస్త ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ రిజర్వేషన్లు ఎలా వచ్చినా వాటికి అనుగుణంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పల్లె పోరులో కీలకంగా భావించే యువత, మహిళలను ఆకట్టుకునే దిశగా ముందుకు సాగుతున్నారు. యువతను తమవైపు తిప్పుకొనేందుకు ఇప్పటి నుంచే విందులు, వినోదాల్లో ముంచెత్తుతున్నారు. గ్రామ పెద్దలు, పలుకుబడి కలిగిన వ్యక్తులను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. తమకు ఈ ఎన్నికల్లో మద్దతిస్తే గ్రామం లోని పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్క రించడంతో పాటు గ్రామానికి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించడంలో అండగా నిలుస్తామని హామీలు గుప్పిస్తున్నారు. మరి కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు వరకు ప్రభావితం చేయనున్నాయి. అలాంటి వాటిని గుర్తించిన ఆశావహులు వాటి ఆశీర్వాదాన్ని కూడగట్టుకునే ప్రయత్నం చేస్తుండటంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**స్థానిక సంస్థల జిల్లా సమాచారం...**నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గతంలో 844 ఉండగా 24 గ్రామ పంచాయతీలు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన అంటే ఏడాది క్రితమే సర్పంచుల పదవి కాలం ముగిసింది. వార్డుల విషయాని కొచ్చేసరికి నల్లగొండ జిల్లాలో 348 వార్డులు ఉండగా అవి కూడా పెరిగే అవకాశం ఉంది. ఎంపీటీసీల పదవీకాలం గత జూలై 3వ తేదీన ముగిసింది. అదేవిధంగా జెడ్పిటిసిల విషయానికి వచ్చేసరికి నల్లగొండ జిల్లాలో 33 జెడ్పిటిసి స్థానాలు ఉండగా గత జూలై 4వ తేదీన వారి పదవి కాలం కూడా ముగిసిపోయింది.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**సంఘటన స్థలం నుంచి కంప చెట్లలో మృతదేహం**
**శ్రీకాంత్ మృతి పట్ల పలు అనుమానాలు**



**నాంపల్లి,ఫిబ్రవరి,08(ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన పూదరి రాములు -ముత్తమ్మ దంపతులకు నాల్గవ కుమారుడు శ్రీకాంత్ వయసు ( 21)అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన దామేర లో కలకలం రేపింది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి అందజ 9 గంటల సమయంలో జరిగింది. కుటుంబీకులు స్థానికుల, వివరాల ప్రకారం దామేర లో తన సొంత వరి చేనులో శ్రీకాంత్ పని చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన స్థానిక యువకులు పథకం ప్రకారం పన్నాగం పన్ని తన వెంట తీసుకెళ్లారు. పత్తి బస్తాలు లింగోటం గ్రామంలో డ్రాప్ చేసి వద్దామని చెప్పి నమ్మబలికి శ్రీకాంత్ ని తీసుకెళ్లి స్వాములవారి లింగోటం గ్రామ శివారు స్మశాన వాటిక సమీపంలో హత్య చేసి, టాక్టర్ ప్రమాదానికి గురై కిందపడి చనిపోయినట్టుగా నమ్మబలుకుతున్నారు. ట్రాక్టర్ ప్రమాదానికి గురి అయితే సంఘటన స్థలంలోనే మృత దేహం ఉండాలి. కానీ సంఘటన స్థలంలో ఆనవాళ్లు లేకుండా చేసి అదే ట్రాక్టర్ ట్రాలీలో శవాన్ని వేసి కంపచెట్ల మధ్యలో పెట్టి పరారైనట్లుగా తెలుస్తుంది. ఇట్టి సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయనీ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలం చేరుకొని, పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం దేవరకొండప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సత్తయ్య పార్థీవ దేవానికి నివాళులర్పించిన రవన్న



**నాంపల్లి,ఫిబ్రవరి,08(ప్రజా జ్యోతి):**మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన జెల్లెల సత్తయ్య అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి పెద్దపురం చేరుకొని సత్తయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నాంపల్లి మండల బీఆర్ఎస్ యస్టి సెల్ అధ్యక్షులు సపావత్ సర్దార్, నరసింహులగూడెం మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్, మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు, మండల ఎస్సి సెల్ నాయకులు ఎదుల్ల సుందర్, బిఆర్ఎస్ మండల నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి, ఒంటెద్దు సత్తి రెడ్డి, జెళ్ళల యాదయ్య, వద్య హనుమంత్,మెగావత్ హనుమంత్,యాదగిరి,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బడ్జెట్ కు వ్యతిరేకంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి,ఫిబ్రవరి,08(ప్రజా జ్యోతి):**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ వ్యతిరేకంగా ఈ నెల 10న ఇందిరాపార్కు దగ్గర జరుగు ధర్నాను రైతులు కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. శనివారం. మండల కేంద్రంలో ప్రజాసంఘాల సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా 2025 26 బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్ వలన పేదలకు ఒరిగింది. ఏమీ లేదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు డీజిల్, పెట్రోల్, గ్యాస్ లాంటి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదల పైన ఆర్థిక భారాలు మోపబడ్డాయని మూడోసారి ఎన్నికైన మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో వివరిస్తున్నాడన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించి రూ.63వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు.అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజనం కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు.ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల10 న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం మండల నాయకులు ఎడ్ల రాములు, రవి, దుర్గయ్య, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**కోదాడ టౌన్ అవుట్డోర్ సబ్ స్టేషన్ లోని 11 కె. వి టౌన్ 4 మరియు టౌన్ 2 ఫీడర్ క్రింద ఉన్న విద్యుత్ సరఫరాలో అంతరాయం భాగంగా పాత వైరు తీసి కొత్త వైరు మార్చబడును మరియు ఈ ఫీడర్ల కింద ఉన్న చెట్లను తొలగించబడును ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ఉండును కాబట్టి ఈ రెండు ఫీడర్ల పరిధిలోని భవాని నగర్, నయా నగర్ , శ్రీరంగాపురం , విజయవాడ రోడ్డు , గణేష్ నగర్, గోపిరెడ్డి నగర్, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు ఇట్లు బానోతు నరసింహ నాయక్ ఏఈ ఆపరేషన్ కోదాడ టౌన్.

## మంచి లాభాలతో వ్యాపార రంగంలో రాణించాలి



సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్






**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):**మంచి లాభాలతో వ్యాపార రంగంలో రాణించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ప్రొప్రైటర్ మిర్యాల శీను గౌడ్, మీర్యాల గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస వాటర్ ప్యూరిఫైర్స్ ప్లాంటును ప్రారంభించారు.అనంతరం అంజన గౌడ్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించే ఉద్దేశంతో ప్యూరి ఫైర్స నుఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. ప్లాంట్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రొప్రైటర్లు మాట్లాడుతూ, ఏర్పాటుచేసిన నూతన ప్యూరిఫైర్స్ ప్లాంటు నందు జీరో డౌన్ పేమెంట్ తో , ప్రతినెల వీఎంఐ సౌకర్యంతో ప్యూరిఫైడ్ను కష్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒక సంవత్సరం గ్యారెంటీతో హెూల్సేల్ అండ్ రిటైల్ గా అమ్మబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్, అమర గాని కాశయ్య గౌడ్, బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, కొండ ఉపేందర్ గౌడ్ ,వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పక్కదారి... దందాలో డీలర్లే కీలకం

**ఏ ఒక్క రోజు తనిఖీలు చేయని సివిల్ సప్లై అధికారులు**



**మఠంపల్లి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా రేషన్ డీలర్లు కార్డు హెూల్డర్ నుండి వేలిముద్రలు వేయించుకోని పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు మఠంపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో వినిపిస్తున్నాయి.టాస్క్ ఫోర్స్ అధికారులు సైతం ఏ ఒక్క రోజు కూడా తనిఖీలు చేయలేదు.ప్రతినెల మొదటి తేదీలోగా సివిల్ సప్లై గోదాముల ద్వారా నిర్దేశిత రేషన్ షాపులకు పిడిఎస్ బియ్యం సరఫరా అవుతుంది.అయితే స్టాక్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతి నెలా 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు లబ్ధిదారుల చౌక దుకాణాల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా డీలర్లు కొందరు బియ్యం అక్రమ వ్యాపారం చేసే వారితో కుమ్మక్కై రేషన్ షాపుల్లో అక్రమార్కుల సహాయంతో వేలిముద్రలు పొంది ఆటోల ద్వారా తమ అడ్డాకు తరలిస్తున్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పీడీఎస్ రైస్ అక్రమ దందా జోరుగా రేషన్ డీలర్ల ద్వారా సాగుతోంది.

**మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి...**మండలంలో మొత్తం 221363 రేషన్ కార్డులు ఉన్నాయి.అయితే 30 రేషన్ షాప్ ల ద్వారా 221 టన్నుల 363 కేజీల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.రేషన్ షాపుల నుంచి బియ్యం ప్రైవేట్ వ్యాపార చేతులకు మారుతుంది.కొంతమంది లబ్ధిదారుల తమ తీసుకున్న బియ్యాన్ని రూ.13 వరకు గ్రామాల లో,డీలర్లకి అమ్మేస్తున్న పరిస్థితి రేషన్ మధ్యవర్తుల ద్వారా రైస్ మిల్లర్లక ు,దళారులకు బ్లాక్ మార్కెట్లో తరలిస్తున్నారు.అలాగే మండల కేంద్రంలోని పలు రేషన్ షాప్ డీలర్ కార్డు హెూల్డర్ లతో మాట్లాడి వారి నుంచి వేలిముద్రలు వేయించుకొని పంపిణీ చేసినట్లు రిజిస్టర్ చేసి కిలోకు రూ.15 నుంచి 20 చొప్పున బయటి వాళ్లకు అమ్మేస్తున్నారు.కొన్ని కొన్ని సందర్భాల్లో రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా తరలిస్తూ పట్టుబడ్డ దాఖలాలు కూడా ఉన్నాయి.పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్నా అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు.పీడీఎస్ రైస్ రీసైకిల్, రేషన్ డీలర్లు చేస్తున్న అవకతవకలపై అధికారులు కనీసం నిఘా కూడా పెట్టడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే రైస్ మిల్లర్లకు కొమ్ముకాస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శలు గుప్పిస్తున్న అధికారుల్లో చలనం రావడం లేదు.రేషన్ డీలర్లు సివిల్ సప్లై కార్యాలయానికి వెళ్లి అధికారులతో మంతనాలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే కొంతమేరకైనా ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా అమలవుతుందని పలువురు అభిప్రాయపడుతు న్నారు.ఇప్పటికైనా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపారిపాలన దినోత్సవం**



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల లో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలను బోధించారు.విద్యార్థులు కలెక్టర్ గా, జిల్లా విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులు గా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా కే.మహదేవరెడ్డి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టి.ఎల్.ఎమ్ ను పారంభించిన ప్రముఖ విద్యావేత్త




**యాదాద్రి భువనగిరి 8( ప్రజా జ్యోతి):** భువనగిరి పట్టణంలోని హ్యాపీ మెదోస్ ప్లేస్ స్కూల్ లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ప్రముఖ విద్యావేత్త,ఎన్నో బుక్స్ రాసిన రచయిత ఎంతో మంది టీచర్స్ ని ట్రైన్ చేస్తున్న అంజలి గుప్త వారి చేతుల మీదిగా శనివారం ప్రారంభోత్సవం జరిగింది. చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన చాలా సృజనాత్మక టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందం న్ని వెలిబుచ్చారు. ఇలాంటి విద్యావిధానాన్ని ఇదే మొదటి సారి చూస్తున్నామని ఇలాంటి వాతావరణంలో పిల్లలు చదువుని అభ్యసిస్తున్నందుకు చాలా ఆనందిస్తున్నామని తెలిపారు.అంజలి గుప్త మాట్లాడుతూ ఇలాంటి రూరల్ ప్రాంతాలలో ఇలాంటి విద్యను అందిస్తున్న పాఠశాలల చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి ను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి అకాడమిక్ డీన్ వెంకటేశ్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10 న, 'చలో ఇందిరాపార్కు 'ను జయప్రదం చేయాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**
**- జూలకంటి, తుమ్మల**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 08,( ప్రజాజ్యోతి ):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయం పై నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు . శనివారం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా వివక్ష చూపిందని ఆరోపించారు. బడ్జెట్లో పేదల సంక్షేమంలో కోతలు పెట్టారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన చట్టబద్ధత కల్పించే విధంగా అసెంబ్లీలో బిల్లు పెట్టాలన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయిస్తామని చెప్పారని ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామస్తులను సమీకరించి ఉద్యమాలు చేయాలని కోరారు. పోటీ చేసే గ్రామాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ పార్టీ గెలుపై సంబరాలు.



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ప్రధాని నరేంద్రమోదీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ నేతలుసంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు హన్మాండ్లు,బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజగౌడ్, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రాజు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీములపై అవగాహన



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో మండల తపాల శాఖ ఆధ్వర్యంలో చిన్న మొత్తాల పొదుపు పై ఇంటింటికి తిరుగుతూ పొదుపులు చేయించి పోస్టల్ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రికరింగ్ డిపాజిట్(ఆర్ డి) సేవింగ్ బ్యాంకు (ఎస్ బీ), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్ఏ) ఖాతాల గురించి వివరించారు.అలాగే ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాల పై వివరించారు. పోస్టల్ పథకాలలో చేరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురును ఈ పథకాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు గోపాల్, రాజేందర్,నాగరాజు,జాఫర్,నరేందర్,వందన,పూజిత పాల్గొన్నారు.

## తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీములపై అవగాహన



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో మండల తపాల శాఖ ఆధ్వర్యంలో చిన్న మొత్తాల పొదుపు పై ఇంటింటికి తిరుగుతూ పొదుపులు చేయించి పోస్టల్ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రికరింగ్ డిపాజిట్(ఆర్ డి) సేవింగ్ బ్యాంకు (ఎస్ బీ), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్ఏ) ఖాతాల గురించి వివరించారు.అలాగే ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాల పై వివరించారు. పోస్టల్ పథకాలలో చేరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురును ఈ పథకాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు గోపాల్, రాజేందర్,నాగరాజు,జాఫర్,నరేందర్,వందన,పూజిత పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08 (ప్రజాజ్యోతి):**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ విప్ ఇచ్చినందున శని వారం నాగిరెడ్డిపేట మండల మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో మరియు పార్టీ బలోపేతం చెందేందుకు తనవంతు భాగంగా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ ను కోరారు.

## యాసంగి పంట వివరాల నమోదుకు డి సి ఎస్ యాప్ వినియోగం



**రాజంపేట, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలో యాసంగి పంట వివరాలను డిజిటల్ వ్యవస్థలో నమోదు చేయడం కోసం డి సి ఎస్ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా సర్వే నెంబర్, లొకేషన్ ఆధారంగా సంబంధిత వ్యవసాయ భూములకు వెళ్లి పంట వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయడం జరుగుతోంది. రైతులు తమ చేను వద్ద అందుబాటులో ఉండడం ద్వారా భూసంబంధిత డేటా కచ్చితంగా నమోదవుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ భవిష్యత్‌లో రైతులకు సాగు అనుసంధానం, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ పథకాల లబ్ధిని పొందేందుకు ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శిల్ప, గ్రామ రైతులు పాల్గొని డిజిటల్ వ్యవసాయ విధానంపై అవగాహన పొందారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 08 : నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు హన్మాండ్లు, వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

# ముగిసిన ఎం.ఈ.ఎస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పర్యటన







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 08 : తమ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో వివిధ అంశాల అధ్యయనం కోసం నిజామాబాద్ కు హాజరైన మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పర్యటన శనివారం ముగిసింది. 30 మందితో కూడిన అధికారులను ఆరు బృందాలుగా విభజిస్తూ, ఒక్కో బృందానికి ఒక గ్రామం చొప్పున క్షేత్రస్థాయి అధ్యయనం జరిపిం చారు. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, సుంకెట్, దొన్కల్, నందిపేట మండలంలోని సిద్దాపూర్, వన్నెల్(కె), వెల్మల్ గ్రామాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రొబేషనరీ అధికారులతో కూడిన బృందాలు ఎనిమిది రోజుల పాటు వివిధ వర్గాల వారిని కలిసి వారి పనితీరును, ఆయా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. క్షేత్రస్థాయి అధ్యయనాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రైనీ అధికారులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లను కలిశారు. క్షేత్రస్థాయిలో తాము గమనించిన అంశాలను వారి దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు తదితరుల పనితీరును క్షేత్రస్థాయి సందర్శనలో పరిశీలించిన అంశాలను తెలియజేశారు. క్షేత్రస్థాయి అధ్యయనానికి హాజరైన తమకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా తోడ్పాటును అందించిందని కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు తీసుకున్నారు. ట్రైనీ అధికారులకు డీఆర్డీఓ సాయాగౌడ్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు వీడ్కోలు పలికారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం





**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓలకు తొలి దఫా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల నిమిత్తం అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని తెలిపారు. ఎన్నికల విధి విధానాలు కలెక్టర్ సూచనలు 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపల అనుమతి లేని వ్యక్తులకు ప్రవేశం లేదు 200 మీటర్ల పరిధిలో ప్రచార కార్యక్రమాలు నిషేధం మాక్ పోలింగ్ నిర్వహించి, బ్యాలెట్ బాక్స్‌లకు సీలింగ్ వేయాలి ప్రతీ 2 గంటలకు ఓటింగ్ వివరాలు వెల్లడించాలి పోలింగ్ ముగిసిన అనంతరం సీల్ చేసిన బ్యాలెట్ బాక్స్‌లను రిసెప్షన్ కౌంటర్‌లో అందజేయాలి ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రెయినర్లు రామకృష్ణ, లక్ష్మణ్ బ్యాలెట్ బాక్స్ వినియోగంపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. రెండో విడత శిక్షణ త్వరలో నిర్వహించనున్నట్లు సీపీఓ రాజారాం తెలిపారు. హాజరు కాకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా భీష్మ ఏకాదశి




**రామారెడ్డి ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :**భీష్మ ఏకాదశి ని పురస్కరించుకొని రామారెడ్డి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘ భవనములో సంఘ సభ్యులు పెద్ద మొత్తంలో తమ మూలపురుషుడైన భీష్ముని, భీష్మఏకాదశిని జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘం అధ్యక్షులు నామాల లింబాద్రి, డైరెక్టర్ పిప్పరి గణేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిప్పరి లింబాద్రి, మాజీ అధ్యక్షులు నామాల నారాయణ, పిట్టల గంగయ్య, మాజీ ఎంపీటీసీ నామాల యాదగిరి, గుడి కమిటీ అధ్యక్షులు నామాల రవి గంగపుత్ర సంఘం మండల అధ్యక్షులు పొట్టి గారి విజయ్ కుమార్ , యువజన సంఘం అధ్యక్షులు పిప్పరి మహేష్ కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు కలిగిస్తాయి ..



**సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ .8(ప్రజా జ్యోతి ) :** పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను కలిగిస్తూ వారిలో వున్నా ప్రతిభ ను వెలికి తీయడానికి ఉపయోగపడుతాయని ఈ ప్రదర్శనలలో విద్యార్థులు తమ సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని దోహద పడుతాయని కంటోంమ్నెట్ విశ్రాంతి హెల్త్ సూపరిండెంట్ అబ్దుల్ మోహినొద్దీన్ అన్నారు , సికింద్రాబాద్ కంటోంమ్నెట్ మూడవ వార్డ్ లో గల విమాన్ నగర్ లోని మమత హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య తిధిగా కంటోంమ్నెట్ విశ్రాంతి హెల్త్ సూపరిండెంట్ అబ్దుల్ మోహినొద్దీన్ ఫల్గుణి పాటశాల ప్రిన్సిపాల్ ఇంద్ర రెడ్డి తో కలిసి ప్రారంభించారు . ఈ క్రమం లో విద్యార్థులు ప్రదర్శించిన పలురకాల నమూనాలను పరీక్షించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విదేర్థులను అభినందించి బహుమతులను అందజేసారు కార్యక్రమం లో రాజేశం , శ్రీనివాస్ , లతోపాటు ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గున్నారు

## పండరిపూర్ మహాదీక్షేత్రంలోని గజేంద్ర ఆశ్రమాన్ని సందర్శించిన.డాక్టర్. పి సంజీవరెడ్డి



**కల్హే ర్. 8. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..** మహారాష్ట్రలోని దివ్య క్షేత్రమైన పండరీపూర్ విఠలేశ్వర దివ్యదర్శనం అనంతరం. మహా క్షేత్రంలోని గజేంద్ర ఆశ్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి సందర్శించారు. ఆశ్రమ పీఠాధిపతి కరణ్ మహారాజ్ ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆశ్రమంలో విఠలేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కరణ్ మహారాజ్ ఘనంగా సన్మానం చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యేసురెడ్డి భక్తులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలకు ఆశావాహుల ఎదురుచూపులు...

- మండలంలో 16 గ్రామ పంచాయతీలు
- సర్పంచ్ బరిలో ఉన్న వారు రహస్య మంతనాలు జరుపుతున్న ఆశావాహులు
- సామాన్య ప్రజల ఓట్లతో గెలిచి స్థానికంగా ఉండాల్సిన సర్పంచులే హైదరాబాద్కు వలస వెళ్తున్నారు
- ఏమి లేనోడు కూలి కోసం వెళితే కోట్లు ఖర్చుపెట్టి గెలిచి హైదరాబాదుకు వెళు_న్నారంటే వీరు వెనక రహస్యం ఏంటి
- పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న గ్రామాల పోటికి సిద్ధంగా ఉన్న సర్పంచులు భారీ డబ్బుతో గెలవాలన్న ఆశలు పెట్టుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు




**మనోహరాబాద్, ఫిబ్రవరి 08 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలో రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న గ్రామాలలో నేను అంటే నేను అని సై అంటున్నారు. సర్పంచ్ బరిలో ఉన్నవారు భారీ ఆశలోనే ఉన్నట్లు పలు గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఎంతైనా పెట్టుబడి పెట్టి సామాన్య ప్రజలతో గెలిచి వారికి అభివృద్ధి చేయకున్నా పరిశ్రమల నుంచి అందిన కాడికి దోచుకోవచ్చు అన్న ఆలోచనలు ఎక్కువ గా ఉన్న సర్పంచ్ బరిలో ఉన్నారని పలువురు వాపోతున్నారు. అన్ని వ్యాపారాల కంటే రాజకీయ వ్యాపారం పెద్ద దాని తెలిసి సామాన్య ప్రజల ఓట్లతో గెలిచాక న్యాయం చేయాల్సిన సర్పంచులే నిరుపేద కూలి కంట హీనంగా హైదరాబాద్కు వలస పోతున్నారు. గ్రామాల్లో గెట్ టు పంచాయతీతో మొదలుపెడితే పలు పంచాయతీలకు రమ్మని ఫోన్ చేస్తే కూడా ఫోన్ లిఫ్ట్ చేయని సర్పంచులు ఎందుకు ఉన్నారో అని పలువురు వాపోతున్నారు. మండలంలో 16 గ్రామ పంచాయతీల గ్రామాల ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలి అని పలువురు అభిప్రాయపడుతున్నారు. గెలిచే ముందు ఒక మాట గెలిచాక మరొక మాట ఇదే సర్పంచుల నైజం అని కూడా చెప్పుకోవచ్చు కానీ ఇప్పటివరకు కొన్ని గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడం సూచనీయమని తెలుస్తుంది. పరిశ్రమలు ఉండటంతో ఎంతైనా డబ్బు పెట్టి గెలిచి గ్రామంలో గెలిచాక హైదరాబాదుకు పోతే పారిశ్రామికవేత్తలతో పాటు రియాల్టర్ తండాలతో గ్రామాల ప్రజలకు తెలియకుండా ఒప్పందాలు కుదుర్చుకోవచ్చని ఆలోచనతోనే గెలిచే ముందు పొదిగిచ్చి సర్పంచ్ గా గెలిచాక న్యాయం చేయలేని సర్పంచులు ఇప్పటికీ ఎంతోమంది ఉన్నారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల ప్రజలు బాగా ఆలోచించి గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తికే ఓటు వేసి గెలిపించుకోవాలని మరికొందరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వము పక్క నోటిఫికేషన్ విడుదల అంటుంటే సర్పంచ్ బరిలో ఉన్న కొంతమంది కొన్ని సంఘాలతో రహస్య మంతనాలు జరుపుతూ ఖర్చులు మొదలుపెట్టారు. తీరా ఓటింగ్ దగ్గరికి వచ్చాక ఏమి తెలియని సామాన్య ప్రజలకు బోధ పోసి గెలిచాక కనీసం ఒక ఇల్లు కూడా ఇప్పించలేని పరిస్థితికి వెళ్తారు అని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలారా ఆలోచించండి ఓట్లు మొదలు కాలేవు కాబట్టి రంగులేని ముసుగులో కనిపిస్తారు. తర్వాత గెలిచినాక సర్పంచులు సామాన్య ప్రజలకు మాత్రం న్యాయం చేయరని పలువురు ఆవేదనతో పలువురికి ప్రచారం చెప్తూనే ఉన్నారు. ఒక ఓటు ఒక ఆయుధమని చెప్పుకోవచ్చు ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి గ్రామ అభివృద్ధికి తోడ్పడ వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకోవాలని పలు గ్రామాల ప్రజలు ఆలోచిస్తున్నారు.

# మీసేవలో కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు

### మార్పులు, చేర్పులకు సైతం అవకాశం

### వెల్లడించిన పౌరసరఫరాల శాఖ



**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝురాసంగం మండల ప్రజలందరికీ రేషన్ కార్డుల దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మహమ్మద్ ముల్తానీ తెలిపారు. రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త రేషన్కార్డుల కోసం ప్రజలు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పౌర సరఫరాల శాఖ ఇవాళ తెలిపింది. అలాగే ప్రస్తుతం రేషన్కార్డులు కలిగిన వారు తమ పేరులో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర మార్పుల కోసం కూడా 'మీ సేవా' ద్వారా సులభంగా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసేందు కు ప్రభుత్వం మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్లైన్ దరఖాస్తులను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. కొత్త రేషన్కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనిపై ప్రజలు అనవసమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని మీసేవా కేంద్రాల్లో కొత్త ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన సేవలను ప్రారంభిచాలని మీసేవా ఈఎస్టీని పౌరసరఫరాల కమిషనర్ ఆదేశించారు.

కొత్త రేషన్ కార్డు కోసం అప్లికేషన్ చేసుకునే వారికి సూచనలు :- పెళ్లి చేసుకున్న జంట ముందుగా మీయొక్క పేరు మీ తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉందో లేదో చూసుకోండి. ఉన్నట్టయితే ముందుగా మీ తల్లిదండ్రుల రేషన్ కార్డులో మీ యొక్క పేరు తొలగించుకోవడానికి అప్లికేషన్ ( నేమ్ డిలేషన్ )ఫారం నింపి దానికి మీ యొక్కఆధార్ కార్డు. మీకు వివాహమైనట్టు రుజువుచేసే పత్రము ( మ్యారేజ్ సర్టిఫికెట్ లేదా పెండ్లి పత్రిక) మీ తల్లి దండ్రులతో మీ పేరు ఉన్నటువంటి రేషన్ కార్డు జిరాక్స్, జతపరిచి మీ యొక్క మండల గిరిధవార్( రెవెన్యూ ఇన్స్పెక్టర్) తో ధ్రువీకరించుకొని వారు సంతకం చేసిన తర్వాత ఎమ్మార్వో ఆఫీసులో ఇవ్వగలరు. మీ పేరు తొలగించిన తర్వాత, మీ యొక్క పేరు మీ తల్లి దండ్రుల రేషన్ కార్డులో తొలగించినది చెక్ చేసుకుని మీరు....మీ సేవలో....మీ భార్యా పిల్లల ఆధార్ కార్డుతో అప్లికేషన్ ఫారం నింపి అప్లై చేసుకోగలరు.

మీ యొక్క రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు నమోదు చేసుకోవడానికి సూచనలు:-పిల్లల పేరు నమోదు కోసం వారి ఆధార్ కార్డుతో మీ సేవలో అప్లై చేసుకోగలరు ఇంతకుముందే అప్లికేషన్ చేసుకొని ఉంటే మళ్లీ చేసుకోవలసిన అవసరం లేదు. ఒకవేళ అప్లికేషన్ చేసుకున్న తర్వాత మళ్లీ సంతానం అయితేముందుగా చేసుకున్నఅప్లికేషన్ అప్రూవల్ అయిన తర్వాతనే కొత్త సంతానం యొక్క పేరు నమోదు కోసం ఫారం నింపి( నేమ్ ఆడిషన్) అప్లై చేసుకోగలరు. ఒకవేళ పెద్దవారైతే... బయట దేశానికి వెళ్లి తిరిగి వచ్చిన వారైతే వారి యొ క్క పాస్పోర్ట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తో అప్లికేషన్ ఫారం ( నేమ్ ఆడిషన్) ఫారం నింపి .... మీ సేవలో... అప్లికేషన్ చేసు కొనిమీ స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో సమర్పించగలని సూచించారు.

## రైతు ముంగిట్లో పశు వైద్య సేవలు - పశు వైద్యులు



**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా ఝురసంగం మండల పరిధిలోని గుంత మర్పల్లి గ్రామంలో పశుగణాభి వృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ, వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఝురసంగం పశు వైద్య అధికారి డాక్టర్. హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని పాడి రైతులు గోపాల మిత్రా సేవలు వాడుకొని కృత్రిమ గర్భధారణ చేస్కోవాలి పాడి పరిశ్రమ అభ్రివృద్ధికి అన్ని విధాల సేవలు అందిస్తాం అని అన్నారు.వారు మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందు కోసం పోషకాలు గల మేత దానా, మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాల మిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు ఓ ఎస్ శివకుమార్ ,వి ఏ రాములు, ఓ ఎస్ కృష్ణయ్య, గోపాల మిత్రలు రమేష్, అశోక్, శ్రీకాంత్ మరియు పాడి రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఢిల్లీ ప్రజలు వికసిత భారతాన్ని కోరుకున్నారు

### అప్పం శ్రవణ్ కుమార్




**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )** ఢిల్లీ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని వికసిత భారతాన్ని కోరుకున్నారని జహీరాబాద్ బీజేపీ నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పిన ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంతో తమ అసలు రూపం బయట పెట్టుకుందని చెప్పారు. అందుకే ఈసారి బీజేపీకి పట్టం కట్టారనీ తెలిపారు. పార్టీ విజయం కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలు, ఓటు వేసి గెలిపించిన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ రహదారిపై లారీ బోల్తా..



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారి 765 డీ పై అట్టల లారీ బోల్తా.శనివారం నర్సాపూర్ అటవీ ప్రాంతంలో విజయవాడ, హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళ్తున్న లారీ అటవీ ప్రాంతంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి హాని జరగలేదు.ప్రమాదం సంభవించిన సమయంలో వాహన చోదకులు ఎవరు రోడ్డుపై లేకపోవడంతో ఎలాంటి ప్రాణానిష్టం వాటిల్లేదు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం మండల కేంద్ర మోగుడంపల్లి మండలం సజ్జరావ్ పెట్ తండాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించినఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివాహం అనేది పవిత్ర బంధమని, దాంపత్య జీవితం ప్రేమ, నమ్మకంతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పెళ్లి అనేది కుటుంబా లకు, సమాజానికి మేలుకొలుపు అని, ఈ ఆనంద క్షణాల్లో భాగమవడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సంజీవ్ పవార్, గోపాల్, దేవిదాస్ జాదవ్, రఘు, చందర్, శంకర్ నాయక్, మోహన్ చౌహాన్, విజయ్ రాథోడ్, రాథోడ్ ప్రేమ్ సింగ్, సుభాష్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## మెపా జగదేవపూర్ మండల అద్యక్షులు గా చెక్కల బాలరాజు ముదిరాజ్ నియామకం.



**జగదేవపూర్, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి)** కేంద్రంలో -మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మెపా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.అనంతరం జగదేవపూర్ మండల మెపా అధ్యక్షులు గా చెక్కల బాలరాజు ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతంగా ఎన్నికైన బాలరాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తామని,మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ,ప్రదాన కార్యదర్శి నాయిని కృష్ణ ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథి మెపా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ముదిరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి,రిజర్వేషన్ సాధన కోసం పోరాడాలని,బీసీ జనాభాలో ముదిరాజ్ ల జనాభా ఎంతో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు సింగారపు రామ కృష్ణ,నీరటి రాజు,తాళ్ళ రవీందర్, అమ్మగారి శ్యామ్, ముదిరాజ్ లతో పాటు ముదిరాజ్ కుల బందువులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘమా ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని భీష్మ ఏకాదశి సందర్భంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలోని సంఘం కుల పెద్దలు భీష్మ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్ మాట్లాడుతూ గంగపుత్ర జాతి కోసం భీష్మ మహర్షి ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ఆయన చేసిన త్యాగాల గుర్తు గా విధంగా మనం పూలమాలేసి ఆయనను కొనియాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంపరి కనకయ్య , కనుగుల లక్ష్మణ్, రమేష్, నర్సింలు, గుడిసె బిక్షపతి, లక్ష్మన్ , దానయ్య , లింగం, మహిళ అధ్యక్షురాలు వినోద, పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు పట్ల హర్షం



**జగదేవపూర్: ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి):** ఢిల్లీలో బిజెపి భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గర్నెపల్లి కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. శనివారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఢిల్లీ ప్రజలు బిజెపికి ఓట్లు వేసి గెలిపించారని స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టడం హర్షనీయమన్నారు. దేశ రక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో కమలం వికసిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న ఆఫ్ ను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని మండిపడ్డారు. భారత దేశంలో కాంగ్రెస్ పూర్తిగా కనుమరుగవడం ఖాయమని చెప్పారు. ఢిల్లీలో ఖాత తెరవని కాంగ్రెస్ పై దేశ ప్రజలు ఏవిధంగా ఉన్నారో ఢిల్లీ ఎన్నికలే ఎందుకు నిదర్శనం అని చెప్పారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి పాగా వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సీఐటీయూలో చేరిన ఆటో కార్మికులు

### -ఆటో డ్రైవర్లపై పోలీస్ వేధింపులు ఆపాలి

### -సీఐటీయూ, కార్యదర్శి రమేష్.




**కంగ్టి, ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి) :** మండలకేంద్రమైన కంగ్టిలోని ఆటోడ్రైవర్లు శనివారం సీఐటీయూ, యూనియన్లో చేర్యారు. ఈ సందర్భంగా నాయకులు నల్లవెల్లి రమేష్ మాట్లాడుతూ రవాణ రంగా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్న హామీని అమలు చేయాలి జిల్లాలో ట్రాఫిక్ పోలీస్ లు ఆటోల పై టాప్ నంబర్ లు లేవని చేస్తున్న దాడులు ఆపాలని అన్నారు. వారికీ ఆటోలు నిలపడానికి ఆటో అడ్డాలు, విశ్రాంతి కోసం భవనం ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రావణరంగంపై ఆధార పడి లక్షల కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ ప్రయాణం పేరుతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రవాణా రంగా కార్మికుల సంక్షేమ చట్టం చేయాలనీ వారికీ ప్రత్యామ్నయ మార్గం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు సతీష్, మండల నాయకులు శివరాజ్, ఆటో కార్మికులు సోపాన్, సిమన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణతో 30 ఏండ్ల కళ సహాకారం



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 8 ( ప్రజాజ్యోతి):**నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి 4కోట్ల తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కళ సహాకారం తెలంగాణ ఏర్పాటు చేసింది. తల్లి సోనియామ్మ అయితే నేడు 30 ఏండ్ల మాదిగల పోరాటం ఏ,బి,సి,డి ఎస్సి వర్గీకరణ కళను కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వనికి. సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఎమ్మార్పిఎస్ నాయకుల తో కలిసి. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజానర్సింహా, పొన్నం ప్రభాకర్,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. చిత్రపటలకు పాలాభిషేకంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం జరుగుతుందిఅని అందుకు కృతజ్ఞతగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా పని చేయాలనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను,మాదిగ సోదరులను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజ్ విర్ ,మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాలభూపతిరెడ్డి,నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి,ఇబ్రహీం, మాట్లా రాజు,గొట్టపర్తి చందు,నక్క రాజు,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం,పట్నం కనకయ్య,ఇరుమల్ల ఎల్లయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విజయం తొగుటలో సంబురాలు



**తొగుట ఫిబ్రవరి08 (ప్రజాజ్యోతి):** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం తొగుట అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచుకోకున్నారు బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వమైన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని మట్టి కార్పించిన ఢిల్లీ ప్రజలకి మరియు కార్యకర్తలకు పేరుపేరునా శుభాభివందనం తెలుపుతూ ఇంతటి విజయాన్ని కృషి చేసిన నరేంద్ర మోడీకి కార్యకర్తలకు ఢిల్లీలో 48 సీట్ల పైచిలుకు బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అటు ఢిల్లీలో ఎదిగింది. అరవింద్ కేజ్రీవాల్ తన అవినీతి సొమ్ముతో ఢిల్లీలో గెలవాలని ఆశించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు భంగపాటు తప్పక మానలేదు అతడు కూడా ఘోర ఓటమిపాలై అవినీతి పాల్పడిన ప్రతి నాయకున్ని ఓడించే సత్తా ప్రజలకు మాత్రమే ఉందని మరొకసారి ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అనేది దేశంలోనే అవినీతి లేని ప్రభుత్వంగా ప్రజల మనల్ని పొందింది 27 సంవత్సరాలు పైచిలుకు అధికారం లేక ఢిల్లీలో ప్రజలు పక్షాన కొట్లాడినందుకు బ్రహ్మరథం పట్టారు. ఢిల్లీ ప్రజలు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ జరగబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా బిజెపి సత్తా చాటుతుంది. కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని సందర్భంగా తెలియజేస్తున్నాం . దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన కూడా ప్రజలు బీజేపీ వైపు ఉన్నరు అని రుజువు చేశారు .తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కనికి సిద్ధంగా ఉన్నారు. ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఒకటి కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ని 1సంవత్సర కాలంలోనే తెలంగాణ లో వ్యతిరేకత వచ్చింది. ప్రజలను అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించనికి సిద్ధంగా ఉన్నారు .సిఎం రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు అని పదే పదే అనే రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ లో అదే గాడిద గుడ్డు సున్నా ను ప్రజలు ఇచ్చారు అని మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల బీజేపీ అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు బీజేపీ మండల ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి చంద్రశేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు శ్రీకాంత్ రెడ్డి కదారి నరేంద్ర ప్రవీణ్ రెడ్డి ఆంజనేయులు బిజెవైఎం మండల అధ్యక్షుడు నరేష్ బాల్ రెడ్డి శ్రీకాంత్ సందీప్ రాజు మురళీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా బాలాంజనేయ స్వామి భవానీ శంకర్ దేవాలయ వార్షికోత్సవం.



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 8(ప్రజా జ్యోతి).:** సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి లోని వెస్లీ టీచర్స్ కాలనీ గల స్వయంభు ప్రసన్న బాలాంజనేయ స్వామి ,భవానీ శంకర్ స్వాముల దేవాలయాలము 19 వ వార్షికోత్సవలు శనివారం ఆలయం కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మొదటగా గణపతి పూజ.అష్ట దిక్పలక పూజ.గౌరీపూజా.పుణ్య వచనము.స్వామి వారికి సింధూర పూజ.మంగళ హారతి.ఆశీర్వచనం.జరిపించారు. అనంతరం పచ్చని మామిడి తోరణాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ప్రత్యేక పూజల నడుమ ఆలయ లో పలువురు దంపతుల తో వేదపండితుల హోమం చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆంజనేయ భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండి రైతులు సభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామిని కోరుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ పురవీధులలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భాజ భజంత్రీలతో భక్తుల నామస్మరణ మధ్య పల్లకి సేవ ఊరేగించారు.అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదం అన్నదాన మహా ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు. కమిటీ సభ్యులు. చుట్టూ ప్రకప్రాంతల భక్తులు పెద్ద సంఖ్యలో పలుగున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతి రోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.


## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..



రూ.1.75 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే...

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్ మరియు సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవ దంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అం దజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కి ఆర్దిక సహాయం చేసిన హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):** వచదువులో రాణిస్తున్న ఇంటర్ విద్యార్థినికి హెూప్ ఫౌండేషన్ రూ 25 వేల రూపాయల ప్రోస్తాహక ని హెూప్ ఫౌండేషన్ అధినేత కొండ విజయ్ అందచేసారు. శనివారం హెూప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చందానగర్ శాంతినగర్ కు చెందిన భార్గవి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. విద్యలో రాణిస్తున్న భార్గవికి హెూప్ ఫౌండేషన్ ద్వారా రూ 25 వేల నగదును అందచేయడం పట్ల విద్యార్థిని, మరియు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్, సదాశివుని విజయ్ కుమార్,మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్,మిద్దెల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా ముందుకు సాగాలి

**కుత్బుల్లాపూర్ మధ్య తరగతి, చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు**

**డా. ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మాణాల విజయవంతం**

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం**

**సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం**





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, దప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్సువాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీ గిరిజామృతా లింగేశ్వరస్వామి కల్యాణోత్సవం..





**నందిగామ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరలో శ్రీ గిరిజామృతా లింగేశ్వర స్వామి(శివపార్వతుల) కల్యాణోత్సవాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశి రోజున స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో గురుస్వామి గిరిషన్ నాయర్, లక్ష్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు మహిళా సభ్యులు, శివ మారుతి గీతా అయ్యప్ప మందిర వినాయక యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు**

**విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం**

**భక్తులకు అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు**





**నందిగామ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి షాద్నగర్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో 41సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు నక్క నరసింహులు యాదవ్, ఆదిరాల కలమ్మ, శంకరయ్య, భూపాల్ రెడ్డి, పరశురాం, శ్రవణ్ కుమార్, భజన భక్త బృందం సభ్యులు వసంత రావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమస్య ముగిసిందా... ?

**రాజ్యాధికారం వైపు బహుజనులతో, దళితులు కలిసి అడుగులు వేస్తారా...!**

- ఎస్సీ కులాల వర్గీకరణ ఇంతటితో ఆగిపోతుందా..
- వేల సంవత్సరాల నుండి గుడికి బడికి దూరం
- సమాజానికి దూరంగా ఉంచినటువంటి మన ధర్మ శాస్త్రం
- షమీ అక్తర్ చూపించిన విధంగా క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి
- మంచనపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి
- పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు(జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత)



**పరిగి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి పరిష్కార మార్గం చూపినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రివర్గ ఉప సంఘానికి దళిత సంఘాల, మేధావుల పక్షాన జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీతఉపాధ్యాయులు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో కుల/ వర్ణ వ్యవస్థ ఎన్నో వేల సంవత్సరాల నుండి గుడికి బడికి సమాజానికి దూరంగా ఉంచినటువంటి మన ధర్మ శాస్త్రం ఈ సమాజంలో నుండి దళిత బహుజనులను వారి యొక్క హక్కులను హరించింది అనడంలో అతిశయోక్తి లేదని, నేడు భారతదేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ముకు గర్భగుడిలో ప్రవేశం లేదు అన్న అంశం మీ అందరికీ వితీతమే అని మంచనపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమాజంలో అందరికీ సమానమైన సంపద ఉండాలని, అందరూ సమానమని పోరాటం చేసిన కమ్యూనిజం ఈ దేశంలో అట్టడుగు వర్గాల కోసం పని చేసిందని తెలియజేసుకుంటూ, ఈ దేశంలో అన్ని వర్గాలకు విద్యను అందించాలని సమాజంలో వారికి సమానమైనటువంటి హక్కులు కల్పించాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు! సమీకరించు!! పోరాడు!!! అనే నినాదంతో దళిత వర్గాల్లో ఒక ఆశను దక్కించి అందుకోసం ఎన్నో నిద్రలేని రాత్రులు కలిపి రాజ్యాంగ రచనల్లో దళిత బహుజనులకు, మహిళలకు ప్రత్యేకమైనటువంటి హక్కులు కల్పించినటువంటి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ . సమాజంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వారికి చేయూతనివ్వాలి రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చూపించిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం చూపినటువంటి మహా మేధావి అని అన్నారు.

**వర్గీకరణ ఉద్యమం...**భారత రాజ్యాంగం ప్రకారం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు అందాలని గౌరవ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈదుమూడి లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పురుడు పోసుకుంది రాజ్యాంగం ప్రకారం రాజ్యం కల్పించిన అవకాశాలు అందరికీ అందాలని ఎస్సీ సామాజిక వర్గంలో వర్గీకరణ ఉద్యమం మాల సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా లబ్ది పొందారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు తక్కువగా లబ్ధి పొందుతున్నారని , ఎందుకోసం గత 30 సంవత్సరాల నుండి వర్గీకరణ ఉద్యమాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని వివిధ పార్టీల, వివిధ కులాల ప్రతి ఒక్కరి సపోర్టును కూడగట్టుకొని వర్గీకరణ ఉద్యమాన్ని నడిపినటువంటి ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని అన్నారు. ఇందులో భాగంగానే 1996 సెప్టెంబర్ 10న ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జస్టిస్ పి రామచంద్ర రాజు నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగిందని, 2007 ఉషామేహర కమిషన్ వేయడం జరిగిందని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా 2024 ఆగస్టున సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమీ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులాలు ఉన్నాయి అవి అన్ని హెూమోజీనియస్ కులాలు కావు (సజాతికావు) అందుకని ఎస్సీలలో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని సూచన చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా షమీ అక్తర్ 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీ కులాలను మూడు విధాలుగా విభజించి వారికి రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది ఎస్సీ ఏ గ్రూపుకు 1 శాతం , గ్రూపుకు 9 శాతం, సి గ్రూప్ కు 5 శాతం, రిజర్వేషన్లు ఇచ్చి వర్గీకరించడం జరిగిందని గుర్తు చేశా రు. అందులో వాటి ఉపకులాలను చేర్చడం జరిగిందని అన్నారు.

**ఎస్సీ కులాల వర్గీకరణ ఇంతటితో ఆగిపోతుందా..**ఎస్సీ ఉప కులాలలో ఉన్నటువంటి కులాలు అన్ని హెూమోజీనియస్ కులాలు కావు, ఎవరి కల్చర్ వారిది.ఎస్సీ కులాల వర్గీకరణ గ్రూప్ కేటాయింపులు మాకు అన్యాయం జరిగిందని వారి నిరసన బహిర్గతంగా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఎస్సీ మాల ఉపకులమైన నేతకాని కులం మాకు మాల సామాజిక వర్గం కులాల కేటాయింపులో అన్యాయం జరిగిందని మేము మాలలతో కలిసి ఉండమని మాల ఉపకులమైన నేతకాని సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు మాజీ సభ్యులు నేతకాని వెంకటేష్ బహిర్గతంగా తన నిరసనను మందకృష్ణ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న బైండ్ల మాదిగ ఉపకులం చెందిన కడియం శ్రీహరిని మాదిగ మాతృ కులం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కడియం శ్రీహరి మా మాదిగ సామాజిక వర్గం కాదని మంత్రివర్గంలో మా మాదిగలకు స్థానం లేదని మాదిగకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మాదిగ ఉపకులాన్ని మాదిగ మాతృ కులం ఉప కులాన్ని యాక్సెప్ట్ చేయలేదని తెలిపారు. ఈ రెండు సందర్భాలలో వర్గీకరణ ఉద్యమం ఇంతటితో ఆగిపోతుందని వీరు ఇరువురు కలిసి బహుజన రాజ్యాధికారం కోసం పనిచేస్తారనేటటువంటి నమ్మకం ఎస్సీ సామాజిక వర్గంలో కనిపించడం లేదని ఇందుకోసం దళిత బహుజన మేధావులు ఆలోచించి బహుజన రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలని కోరుతూ షమీ అక్తర్ చూపించిన విధంగా క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలైందని ఒకసారి అవకాశం తీసుకున్నవారు వారి సామాజిక వర్గ అభివృద్ధి కోసం వారు రిజర్వేషన్లను వదులుకోవాలని తద్వారా ఆ కులంలో ఉన్నటువంటి ఉపకులాలకు న్యాయం జరుగుతుందని చాలా సందర్భాలలో దళిత మేధావులు ఉద్యమకారులు మాట్లాడినటువంటి మాటలు విన్నాం అని, ఇందుకోసం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళిత పక్షపాతి అదేవిధంగా మంత్రివర్గం అన్ని కులాలలో ఉన్నటువంటి మేధావులు, ప్రజా సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ కలిసి రేవంత్ రెడ్డి ని ఒప్పించి వేరే రాష్ట్రాలలో వర్గీకరణ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ హర్యానా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచి వర్గీకరించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ లో ఉన్న మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఇట్టి విషయం పై ప్రభుత్వాన్ని ఒప్పించి ఎస్సీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని కోరుతూఏది ఏమైనా ఎస్సీలలో మాల మాదిగ సామాజిక వర్గాలు వారి ఉపకులాల కన్నా ఎక్కువ ఫలాలు ఎక్కువ అభివృద్ధి చెందారన్న విషయం వాస్తవం అని తెలిపారు. ఎస్సీ ఉపకులాలను వారి యొక్క భావ భిప్రాయాన్ని బట్టి గ్రూపులుగా విభజించి ఎస్సీ మాదిగ ఉప కులాలను వర్గీకరించి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా, . అదేవిధంగా మాల ఉపకులాలను విభజించి వారిని ఏ ఉపకులం ప్రభుత్వ పథకాలు సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నదో గ్రహించి వారికి ఒక గ్రూప్ చేసి వారి జనాభా కన్నా వారికి ఎక్కువ రిజర్వేషన్ కల్పించి ఉపకులాల అభివృద్ధి కోసం మాతృ కులాలు తమ రిజర్వేషన్లను తగ్గించుకోవాలని తదనంతరం ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ఈ విధంగా అభివృద్ధి చెందుతే ఎస్సీ ఉపకులాలలో వర్గీకరణ అంశం మళ్లీ పునరావృతం కాదని ఆశిస్తూఉపకులాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని, మనందరికీ తెలుసినది ఏది ఏమైనా ఎస్సీ సామాజిక వర్గంలో మాల మాదిగ కులాలు ఎక్కువగా అభివృద్ధి చెందినది ఉపకులాలు వారి మాతృ కులాల కన్నా తక్కువ ఫలాలు తక్కువ అభివృద్ధి చెందిందన్న విషయం అందరికి తెలుసు కావున ప్రభుత్వాలు వారికి సరైనటువంటి సదుపాయాలు అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుకుంటూ మంచనపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# సుల్తానాబాద్ లో బిజెపి శ్రేణుల సంబరాలు

సుల్తానాబాద్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయాన్ని పురస్కరించుకున్న సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని తెలంగాణ చౌరస్తా కూడలిలో బాణా సంచలు కాల్చి, సీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి హాజరై మాట్లాడుతూ అంచనాలకు తగ్గట్లుగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యతను చూపిస్తూ విజయం పథంలో దూసుకుపోయింది. బీజేపీకి ఇది చారిత్రాత్మక విజయమని తెలిపారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు. గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని అన్నారు. ఆప్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. సామాన్యుడిని అని



చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి అవినీతికి పాలనలో కురుకుపోయారు అన్నారు. పోటీ చేసిన స్థానంలో గెలుపుకోసం ఆరాటపడే స్థాయికి కేజ్రీవాల్ దిగజారిపోయారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ మోడీ గారి నాయకత్వంలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తుంది అన్నారు. మోదీ అంటేనే విశ్వాసం, నమ్మకం ఇచ్చిన హామీలను అమలు చేస్తారాని చెప్పారు. ప్రజలకు మేలు చేసేలా బిజెపి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అయితే ఒక స్థానంలో కూడా గెలవలేకపోయింది కనీసం ఒక అసెంబ్లీ స్థానంలో కూడా రెండో స్థానంలో లేదు చేసిన ప్రతి చోట మూడో స్థానంలో ఉండిపోయారు అన్నారు. పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి గారు జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన తరువాత మొదటిసారి సుల్తానాబాద్ కు రావడం వలన బిజెపి శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి పెద్దపల్లి జిల్లా నాయకులు సౌదరీ మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, చాతరాజు రమేష్, లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, ఎల్లంకి రాజు, సట్టు శ్రీనివాస్, సట్టు మహేందర్, మెండ శంకరయ్య, ఎగోలపు మల్లికార్జున్, ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, గుడ్ల వెంకటేష్, బుసరపు సంపత్, పల్లె తిరుపతి, కందునూరి కుమార్, వేముల శ్రీనివాస్ అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసు వాహనాల విడిభాగాలకు బహిరంగ వేలం

**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 08,ప్రజాజ్యోతి,:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ లోని పోలీసు వాహనాలకు వినియోగించి తొలగించిన బ్యాటరీలు,టైర్లు ఇతర విడిభాగాలు,వినియోగించిన ఆయిల్ ను బహిరంగ వేలం ద్వారా ఈ నెల11న విక్రయించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు,11న ఉదయం 10గం లకు కరీంనగర్ పోలీస్ హెడ్ క్వాటర్స్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆసక్తి గల బిడ్డర్ లు తమ ఆధార్ కార్డ్ తో బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు,సమాచారం కోసం రిజర్వు ఇన్స్పెక్టర్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఫోన్ నంబర్ 8712670725 కు సంప్రదించవచ్చన్నారు.

## చొప్పదండి విజయనగరం కాలనీలో చోరీ



**చొప్పదండి ,ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి ఇంట్లో 96 వేల రూపాయల విలువ గల సొత్తు చోరీకి గురైనట్లు ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. ఈనెల 3న హుస్నాబాద్ లో తిరుపతి అత్తమ్మ చనిపోగా ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి ఈనెల7వ తేదీన ఇంటికి వచ్చి చూడగా ఇంటి కాంపౌండ్ వాల్ గేటు వేసిన తాళం అలానే ఉంది . ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది.అనుమానం తో లోపలికి వెళ్లి చూడగా హాలులో, బెడ్‌రూమ్‌లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. బెడ్ రూమ్ లో ఉన్నా బిరువాలో గల బంగారు బ్రాస్లేట్, ఉంగరం, రెండు జతల వెండి పట్ట గోలుసులు, కొంత నగదు చోరీ జరిగిందని తిరుపతి ఫిర్యాదు చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఎవరైనా ఇల్లు వదిలి వేరే ఊరికి వెళ్లవలసి వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. ఆ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు అరికట్టవచ్చునని అన్నారు.

## జగిత్యాల పట్టణంలో హెలికాప్టర్ చక్కర్లు...



-వింతగా చూసిన ప్రజలు

**జగిత్యాల, ఫిబ్రవరి8, ప్రజాజ్యోతి:** పట్టణంలో గాల్లో హెలికాప్టర్ చెక్కర్లు కొడుతుంటే ప్రజలు ఆసక్తిగా చూసారు. హెలికాప్టర్ కింది నుంచి వెళ్లడంతో పిల్లలు కేరింతలు కొడుతుండడంతో పెద్దలు ఆసక్తిగా చూసారు., హెలికాప్టర్ భారీ శబ్దంతో జిల్లా జగిత్యాల పట్టణ పరిసరాల్లోనే చక్కర్లు కొట్టింది పట్టణంలో భూముల వివరాలు, భవనాల సంఖ్య, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 మున్సిపాలిటీ లు ఎంపిక చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద జగిత్యాల ఎంపికైంది, ఈ నేపథ్యంలో అధికారులు హెలికాప్టర్ ద్వారా పూర్తి సర్వే చేసి నక్ష రూపొందించి బోర్డర్లు గుర్తించనున్నారు..

## జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా స్వరూపశ్యామ్

**చొప్పదండి ,ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):** జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి పట్టణానికి చెందిన గుంటి స్వరూప శ్యామ్ నియమితులయ్యారు. పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న స్వరూప శ్యామ్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలను అత్యధికంగా చేర్పించడం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం వంటి కార్యక్రమాలతో తనకు గుర్తింపు లభించిందన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు, మహిళ కాంగ్రెస్ నాయకులు సునీత రావు, కర్ర సత్య ప్రసన్న లకు కృతజ్ఞతలు తెలిపారు.



## నరేంద్ర మోడీ పాలనకు ఢిల్లీ విజయమే నిదర్శనం



బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 08,ప్రజాజ్యోతి, :** ప్రధాని నరేంద్ర మోడీ పాలన పట్ల ఢిల్లీ ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడమే నిదర్శనమని బిజెపి కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ అన్నారు,శనివారం నగునూరు ప్రతిమ మెడికల్ కాలేజీ నగునూరు స్టేజి వద్ద మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి,మిఠాయిలు పంచి సంబురాలు జరిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం మొత్తము ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన బిజెపి ప్రభుత్వానికి యావత్ దేశ ప్రజలు బిజెపి పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడుతున్నదన్నారు. ప్రతిపక్షాలు ఇప్పుడైనా బిజెపి పార్టీని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సనాతన ధర్మాన్ని ద్వేషించడం మానాలని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల బూత్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## కలాం స్ఫూర్తి బస్ యాత్రను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్







**జగిత్యాల, ఫిబ్రవరి8, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హై స్కూలు పాఠశాలలో ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన కలాం స్ఫూర్తి బస్సు యాత్రను కలెక్టర్ బి.సత్యప్రకాశ్ సందర్శించి ల్యాబ్ పరికరాలను పరిశీలించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి స్ఫూర్తి యాత్ర భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ యాత్ర సందర్శించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు., యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలం స్ఫూర్తి యాత్రలో భాగంగా ఈరోజు మన జగిత్యాల జిల్లాకు రావడం జరిగిందని., ఇందులోని ల్యాబ్ అంత పరిశీలించడం జరిగిందని అన్నారు., నూతన సదుపాయలతో కూడిన ల్యాబ్ అని ఇందులో త్రీడీ ప్రింటింగ్ ఓవర్ బోర్డ్స్ , అర్బన్ రియాల్టీ , మార్చువల్ రియాల్టీ వంటి ఆధునిక పరికరాలతో ఉందని అన్నారు. అనంతరం నిర్వాహకుల బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు మామూలుగా మొబైల్ ఫోన్ లో గాని చూడడం జరుగుతుంది, కానీ రియాల్టీగ చూడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకుందని అన్నారు., పిల్లల్లో అందరూ చూసి మీరు కూడా నైపుణ్యాలు నేర్చుకొని కొత్త కొత్త టెక్నాలజీ పెంపొందించడానికి అవసరం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్ , జిల్లా విద్యాధికారి రామ్, ఎమ్మార్వో , ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు

**జగిత్యాల, ఫిబ్రవరి8, ప్రజా జ్యోతి:**జగిత్యాల పట్టణంలోని పూరని పెట్ లో గల శ్రీ శివ పంచయత్ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో మాఘ మాసంలో వచ్చు ఏకాదశిని భీష్మ ఏకాదశి అని అంటారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో భక్తుల చే విశేష పూజలు చేశారు అందులో భాగంగా విష్ణుమూర్తికి ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఆధ్వర్యంలో ఒక లక్ష అయిదు కళాశాలతో అభిషేకం చేశారు తదుపరి పూజాదికాలు నిర్వహించారు విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు తదుపరి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ సేవకులు , భక్తులు పాలుగోని విజయవంతం గా చేశారు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు





## ఆకట్టుకున్న ఐపీఎస్ పాఠశాలలో ఫ్రీ పేస్ట్ గేమ్స్..





సుల్తానాబాద్,ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి ): ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఫ్రీ పేస్ట్ గేమ్స్ ఆకట్టుకున్నాయి. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఫ్రీ పేస్ట్ కార్యక్రమంలో నర్సరీ,ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు రన్నింగ్, ఫ్రాగ్ జంప్, బుక్ బ్యాలెన్స్, మ్యూజికల్ చైర్ మొదలైన ఆటలను నిర్వహించారు.చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని, తల్లిదండ్రులు కూడా చిన్నారులను క్రీడలపై మక్కువ పెంచుకునేలా చేయాలని, క్రీడలలోల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించారు. క్రీడల వలన కలిగే లాభాలను వివరించారు.క్రీడా పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లకై సందర్శనలు



**చొప్పదండి, ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కళాశాలలో 2025 – 2026 సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకై మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. జడ్.పి. హెచ్.ఎస్ రాగంపేట , జెడ్పిహెచ్ఎస్ అర్నకొండ ,జడ్.పి. హెచ్.ఎస్ గర్ల్స్ చొప్పదండి , బాయ్స్ చొప్పదండి, వెదురుగట్ట జెడ్ పి హెచ్ ఎస్ తదితర పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తో సమావేశమయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా విద్యార్థులను కోరారు. కళాశాలలోని గ్రూపుల గురించి, వసతుల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.శరత్ బాబు , అధ్యాపకులు శరత్ చంద్ర ప్రకాష్, మనోహర్ స్వామి ,కొండయ్య ,ఐలయ్య భరణి ,సబితా రాణి ,అనిత శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



**చొప్పదండి, ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల చివరి తేదీ ఫిబ్రవరి 28 అని ప్రిన్సిపాల్ ఎన్. సుధాకర్ తెలిపారు. ఆరవ తరగతిలో వంద ఖాళీలు, ఏడు నుండి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఏప్రిల్ 13న ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రవేశ పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ 3 నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. 9వ తరగతి, పదవ తరగతి, ఇంటర్మీడియట్ బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం ఉందని వివరించారు. పదవ తరగతి నుండి విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ బాసర, ఐఐటి, నీట్, ఎప్సెట్ తదితర పరీక్షలకు ప్రత్యేక విద్యా బోధన ఉంటుందని తెలియజేశారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**చొప్పదండి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి కరీంనగర్ పట్టణంలో శనివారం నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 9వ, 11వ తరగతుల్లో ఖాళీల భర్తీకి ఈ పరీక్ష నిర్వహించారు. 1823 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 795 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు సహకరించిన కలెక్టర్ పమేలా సత్పతి, డిఇఓ జనార్దన్ రావులకు ప్రిన్సిపల్ మంగతాయారు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ పై ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనం ఢిల్లీ గెలుపు

బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ




**చొప్పదండి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని తెలిపారు. విజయాన్ని అందించిన డిల్లీ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎక్సైజ్ దాడుల్లో 183 గ్రాముల గంజాయి పట్టివేత



**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 08,ప్రజాజ్యోతి, :** కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలోని జ్యోతీనగర్ లో శనివారం నిర్వహించిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడుల్లో 183 గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు,ఈ సందర్భంగా కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ కే.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దాడుల్లో కరీంనగర్ కు చెందిన డి.రేవంత్ కుమార్(26),నంది మేడారం కు చెందిన బి.అభిరామ్(20),నీరుకుల్లకు చెందిన పి.నాగరాజు(20) అనే ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు,వీరి వద్దనుండి (183) గ్రాముల ఎండు గంజాయి మూడు మొబైల్ ఫోన్లు,రెండు స్పోర్ట్స్ బైక్స్ స్వాధీన పర్చుకోడమైనదని పేర్కొన్నారు,ఈ దాడుల్లో హెడ్ కానిస్టే మోసిన్ కానిస్టేబుల్స్ కుమార్ యాదవ్ ,ఖాసింబి,కమలాకర్,కమలుద్దిన్, సంతోష్ సాయి పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి తుమ్మల, మట్టా ఆశీర్వాదం.



**సత్తుపల్లి ఫిబ్రవరి8 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తమ్మిన రవికుమార్ శైలజ దంపతుల కుమార్తె ఆశ్రిత, అన్వేష్ ల వివాహం శనివారం జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టాదయానంద్ విజయ్ కుమార్ లు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, పల్లె రామకృష్ణ, వెచ్చా రాంప్రసాద్, పువ్వాళ్ళ ఉమ,కొప్పుల నరేందర్ రెడ్డి,కంచర్ల రమేష్,వినుకొండ కృష్ణ,టోపీ శ్రీను,సాలి పవన్ కుమార్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి,మట్టా.





**సత్తుపల్లి ఫిబ్రవరి8 ప్రజా జ్యోతి. :** వేంసూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడిపర్తి శ్రీనివాసరావు ఇటీవల టి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ ను నిర్మించారు. శనివారం ఆ ఫంక్షన్ హాల్ ను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ లు కాకర్లలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పూజల్లో పాల్గొని అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండ చర్యలు తీసుకోవాలి

**మిషన్ భగీరథ ఈఈ పుష్పలత**





**పాలేరు ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** ఈవేసవి సీజన్‌లో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడిరాకుండా చర్యలు తీసుకుంటా మని మిషన్ భగీరథ ఈఈ పుష్పలత అన్నారు.శని వారం పాలేరు నియోజకవర్గం పరిధిలోని కూసుమంచి మండలంలో నేలపట్ల,నాయకన్ గూడెం,కూసుమంచి గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నీళ్ళు ప్రతి ఇంటికి వస్తున్నాయా లేదా అని ఇంటింటికి తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని,నీరు రాకపోతే ప్రత్యామ్నా ఏర్పాట్లు చేస్తామన్నా రు.ఆయా గ్రామాలలో మరమ్మత్తులకు గురైన బోర్లను రిపేరు చేయించి నిరంతరం తాగునీరు వచ్చే విధంగా చూస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఏఈ రంజిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆర్గానిక్ మేళా సంత ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 54 డివిజన్ ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ వి డి ఓ ఎస్ కాలనీ లో పిబ్రవరి నేడు జరుగు ఈ మేళా ను లితెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు ఈ మేళా లో సేంద్రియ పద్ధతిలో సాగు చేసి పండించిన కూరగాయలు, పండ్లు చిరుధాన్యాలు,దంపుడు బియ్యం,దేశవాళి ఆవు నెయ్యి, గానుగ నూనెలు,వనమూలికల పొడులు ,పసుపు,బెల్లం,తేనె,చేనేత వస్త్రాలు, మరియు జ్యూట్‌బిబ్యాగులు స్టాల్స్ లో అమ్మకానికి అందుబాటు లో ఉంటాయి నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.

**మున్సిపల్ కమిషనర్ నరసింహ.**



**సత్తుపల్లి ఫిబ్రవరి8 ప్రజా జ్యోతి .:** దివ్యాంగుల సంక్షేమం కోసం, కృత్రిమ అవయవాలను అందించే శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో అలీమ్ కో సంస్థ నిపుణుల సహకారముతో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల అంగవైకల్యాన్ని పరిశీలించి అవసరమైన కృత్రిమ అవయవాలు కాళ్లు, చేతులు,తదితర అవయవాల కొలతలు తీసుకుని తయారు చేయించి అందిస్తామన్నారు. అవసరాన్ని బట్టి వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, వాకర్స్,,బ్యాటరీ తో నడిచే ట్రై సైకిల్స్ తదితర వాటిని అందిస్తామన్నారు. 80 శాతం అంగవైకల్యం కలిగి, వయస్సు 16 సంవత్సరాలు నిండి, సంవత్సర ఆదాయము వయోవృద్ధులకు లక్ష 80 వేల లోపు, దివ్యాంగులకు 2 లక్షల 70 వేల లోపు ఉండాలని, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకు రావాలని కోరారు. శిబిరము ఉదయము 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సదా అవకాశాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కమలం జోరు.

**మొన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ, రేపు తెలంగాణ.**

**బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.**



**ఖమ్మం ప్రెస్ మీట్ ప్రజా జ్యోతి:** 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని ఢిల్లీ అయినా గల్లి అయినా ప్రజలు బిజెపితోనే ఉన్నారని, ప్రియతమ ప్రధాని మోడీ మరియు అమిత్ షా సారథ్యంలో పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్నారని కాబట్టే ఎక్కడ ఎన్నికలు జరిగిన ప్రజలు బీజేపీని గెలిపిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కి పెద్ద గాడిద గుడ్డు ఇచ్చారని ఈ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పూర్తిగా తన ఉనికిని కోల్పోయిందని అన్నారు. అదేవిధంగా ఆప్ కంచు కోటలను బిజెపి అభ్యర్థులు బద్దలు కొట్టారని, దేశ ప్రజలచూపు ఇప్పుడు మోడీ పాలన, మరియు బీజేపీ వైపు ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజలు వివేకవంతులు, విద్యావంతులు కాబట్టే అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభించి, అవినీతి ఉబిలో కూరుకుపోయిన పార్టీని ఓటు అనే చీపురుతో ఓటమి పాలు చేశారని 12 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దేశ రాజధాని ఢిల్లీ నీ అభివృద్ధి పదంలో నడపకుండా కేంద్ర ప్రభుత్వం మీద నేపము నెట్టుకుంటూ వచ్చారని ఢిల్లీని అవినీతి మరియు కాలుష్య కోరల్లోకి నెట్టివేశారని అన్నారు. ఇకపోతే దేశవ్యాప్తంగా జోడో యాత్ర మరియు న్యాయ యాత్ర చేసినటువంటి రాహుల్ గాంధీని మరియు కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఇదే ఉత్సాహంతో రేపు తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా విజయ ఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో అబద్ధపు, అలివికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం అయినప్పటికీ ఇప్పటివరకు పథకాలు అమలు చేయకుండా కాలం వెళ్ల బుచ్చుతున్న రేవంత్ రెడ్డి నీ కూడా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నట్లే తెలంగాణ ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని రాబోయే కాలంలో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత పౌరుల గౌరవాన్ని కాపాడటంలో కేంద్రం విఫలం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రపంచ వేదికపై భారత పౌరుల గౌరవాన్ని హక్కులను కాపాడటంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయింది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి పాత బస్టాండ్ వద్ద మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.. అక్రమాలకు దారుల పేరుతో 104 మంది భారతదేశ పౌరుల చేతులకు సంకెళ్లు వేసి పంపించిన ప్రధాని మౌనంగా ఉండడానికి సిగ్గుచేటని ఆరోపించారు. భారతదేశ పౌరుల పట్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తీరును కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం పట్ల దేశ పౌరులపై ఆయనకున్న ప్రేమ ఏంటో నిరూపితమైందని విమర్శించారు. అమెరికాలోని వీసాలు లేని వలస ప్రజాని కానీ కాళ్లు చేతులకు బేడలు వేసి సైనికు విమానాలు తరలించడం దుర్మార్గమైన చర్య అని ఇది అమెరికా దురహంకార చర్య గా భావిస్తు తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇలాంటి ఆందోళనకరమైన పరిణామాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాసీనంగా నిస్సహాయంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి క్షమించ రానిదని సొంత పౌరుల పట్ల ధైర్యం మరియు నిబంధన బహిర్గతం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, దొబ్బల సౌజన్య , ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా %ాజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జల లక్ష్మీ వెంకన్న, పాకలపాటి విజయనిర్మలశేషగిరి,చామకూరి వెంకటనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మద్ది వీరారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీకుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,నగర ఓబీసీ , మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్,వాసిం భాయ్, కిలారి వెంకటరమణ, దొడ్డా ప్రవీణ్, సంపటం నరసింహారావు, బండి నాగేశ్వరరావు, షేక్ పాషా, షేక్ రజి భాయ్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్,బచ్చలకూరి నాగరాజు, 42 డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి కాళంగి కనకరాజు, బత్తుల బ్రహ్మారెడ్డి, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, కొత్తపల్లి పుష్ప, జ్యోతి, లక్ష్మి, సాయికిరణ్, కటిక కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## షైనింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శనివారం ఏఐసీసీ సేవాలాల్ నేషనల్ కో ఆర్డినేటర్ చోటే బాబా మద్దతుతో సంపూర్ణంగా మాదకద్రవ్యాలను నియంత్రించి యువతను వ్యసనాల బారి నుండి లక్ష్యముగా కృషి చేయాలని షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించలని కోరారు. ఈ క్రమంలో షైనింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ నిమ్మటూరి సెక్రెటరీ కొత్తపల్లి పుష్ప మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక మానసిక శారీరిక అనారోగ్యాలు తలెత్తుతున్నాయని తెలిపారు. అందుకే దేశ భవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని యువత చెడు మార్గాల వైపు నడిపించే మాదకద్రవ్యాలను అమ్మకాలు లేదా వినియోగించిన వ్యక్తుల సమాచారం పోలీసు కి ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరిని కోరారు మాదకద్రవ్యాలు అమ్మకాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుని కోరారు ఈ క్రమంలో తొరలో జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది ఈ గొప్ప కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయి ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయగలరని ఆశిస్తున్నాము

## పుచ్చ సాగుతో అధిక దిగుబడులు

**-3నెలల్లో పంట చేతికి -పెట్టుబడి తక్కువ**

**-దిగుబడి ఎక్కువ -ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం...!**



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** ఎండాకాలం సమీపించడంతో బయటకు వెళితే ఎండ వేడిమి అధికంగా ఉంటుంది.. ఈ వేడిమితో అతి దాహం, చెమట ద్వారా ఖనిజ లవణాల లోపాలను పుచ్చకాయ తగ్గిస్తుందని వైద్యులు తెలుపుతున్నారు.. ఇల్లందు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నలుపు, తెలుపు పుచ్చకాయల విక్రయాలు జరుగుతున్నాయి. కేజీల చొప్పున కాయలను బట్టి అమ్మకాలు జరుగుతున్నాయి. తెలుపు పుచ్చకాయ కేజీ రూ. 40, నలుపు పుచ్చకాయ కేజీ రూ. 50 చొప్పున అమ్ముతున్నారు. పుచ్చకాయలను ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ నుంచి రవాణా చేసుకోవడం జరుగుతుంది. పుచ్చకాయల వలన ప్రజలు ఉపశమనం పొందవచ్చు. ఈకాయల సాగు రైతాంగానికి ఎక్కువ దిగుబడినిస్తూ పెట్టుబడి తక్కువగా ఉంటుందని, ఎక్కువ శ్రమ ఉండదని రైతులు పేర్కొంటున్నారు. 3 నెలల్లో పంట చేతికి వస్తుండడంతో ఎక్కువ మంది రైతులు దీనిపై దృష్టి సారిస్తున్నారు. అతి తక్కువ కాలంలో చేతికి వచ్చే పంట పుచ్చకాయే. జ్వరంతో బాధపడుతున్న వారు పుచ్చకాయ రసంలో తేనే కలిపి సేవిస్తే శారీరక నీరసం తగ్గి శక్తినిస్తుంది. మలబద్ధకం ఉన్నవారు ప్రతిరోజూ పుచ్చకాయలను తింటే మలబద్ధకం అంతరించిపోతుంది. ఎండిపోయే పెదాలను తడిగా ఉంచుతుందని, పుచ్చకాయలో ఉన్నంత నీటి శాతం మరే ఇతర కాయ, పండ్లలో ఉండవు. మూత్ర విసర్జనలో మంట ఉన్నవారికి పుచ్చకాయ చక్కని ఔషధంగా పని చేస్తుంది. ఎండ వేడిమి ఉపశమనం పొందడానికి కొబ్బరి బొండాలు, చెరుకు రసాలను విక్రయించే వారు పెరిగిపోతున్నారు. నీరు ఎక్కువగా ఉండే పుచ్చకాయలో పొటాషియం, ఎలక్ట్రోరల్ వంటి పోషకాలు అధికంగా లభిస్తాయి. శరీరాన్ని చల్లబరుచుకోవడానికి ఈకాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. పుచ్చకాయలో విటమిన్ బి అధికంగా ఉండడం వలన గుండెజబ్బులు వచ్చే అవకాశం ఉండదని వైద్యులు తెలువుతున్నారు. పుచ్చగింజలను నీటిలో వేసి మరిగించి తేనీరుగా సేవించడం వలన కిడ్నీ సంబంధ వ్యాధులు దూరమవుతాయి. జ్ఞాపక శక్తి ఏకాగ్రత పెరగడానికి పుచ్చగింజలు ఎంతగానో దోహదపడుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.

## సి అండ్ యండిని కలిసిన ఎమ్మెల్యే





**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ను శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు మనుగడ కోసం త్వరితగతిన జేకే 5 ఓసి పొడగింపు (పూసపల్లి) ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిదంగా నూతన ఓసి వల్ల నిర్వాసితులకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలన్నారు. కోయగూడెం పిట్ 3 ప్రాజెక్ట్ ప్రైవేట్ సంస్థకు కాకుండా సింగరేణి సంస్థ ద్వారానే పనులు చేయాలని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి కోసం సిఎస్ఆర్ ఫండ్ ఇచ్చి సహకరించాలని కోరారు. సి అండ్ యండి సానుకూలంగా స్పందించి ఇల్లందు మనుగడకు ఎలాంటి డోకా ఉండదని, ఇల్లందు నియోజకవర్గ. అభివృద్ధి కోసం తమ సహకారం ఉంటుందని స్పష్టం చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.




**సత్తుపల్లి ఫిబ్రవరి8 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం జిఎం శాలెం రాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. గ్రామస్తులు రక్త పరీక్షలు, బిపి,షుగర్, ఎక్రే వంటి పరీక్షలను గ్రామస్తులు ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి నరసింహారావు, సింగరేణి వైద్యరాలు శిరీష,కార్యదర్శి రమణ,వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినత పత్రం



**సిటీ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాస్ బిగ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం సిటీ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ఆధ్వర్యంలో శనివారం మంత్రివర్యులు తుమ్మల ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి వినతి పత్రంలో ఖమ్మం నగరంలోని మైనార్టీల సంఖ్య అధికంగా ఉండటంతో మైనార్టీల కొరకు గతంలో కేటాయించిన ఒక జనాజ వాహనం సరిపోవటం లేదు అందుకు ఖమ్మం నగర నలుమూలల నుంచి రాకపోకలకు ఇబ్బందిగా ఉండటం వల్ల మరొక రెండు వాహనాలు మంజూరు చేయించగలరని మంత్రి తుమ్మల కి వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి షేక్ మోసిన్ సయ్యద్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నైటింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి ):** శనివారం భద్రాచలంపట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్ నందు అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ (ఆరోగ్యం అవగాహన) ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషనిస్టులు శ్రుజనా చారి. యాదగిరి సంతపురి వెంకటేశ్వర్లు, డి శ్రీనివాస్, రాజు పాల్గొని ఒబేసిటీ, చక్కెర వ్యాధి, థైరాయిడ్, పి సి ఓ డి, కొలెస్ట్రాల్, గ్యాస్ట్రిక్ వంటి జీవనశైలి వ్యాధులు వాటి సమస్యలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు సుబ్బయ్య రాజబాబు దుర్గాప్రసాద్ బైరి నరసింహారావు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం డి వెంకటేశ్వర్లు పంపన సత్యనారాయణ అక్కయ్య ఐలయ్య నాళం సత్యనారాయణ,పెన్షనర్లు సీనియర్ సిటిజన్స్, ప్రజలు పాల్గొన్నారు.

# ఆ దర్శకుడితో రవితేజ సినిమా ఫిక్స్



రవితేజ ఎనర్జీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏడాదికి మూడు సినిమాలు చేస్తే సత్తా ఉన్న నటుడు ఆయన. గత ఏడాది మిస్టర్ బచ్చన్, ఈగల్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. కానీ ఈ ఏడాది ఆయన చేతిలో ఒకటే సినిమా ఉంది. రవితేజ చేతిలో ఇప్పుడు ఒక్కటంటే ఒక్క సినిమా ఉంది. ఆ సినిమా తర్వాత సినిమా ఏంటి? అన్నది ఇప్పుడు చర్చగా మారింది. సెట్స్ మీదు ఒకటే సినిమా ఉన్నా.. క్యూలో ఓ దర్శకుడు ఉన్నారు. ఆయన చెప్పిన కథను రవితేజ ఓకే చేశారు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో... రవితేజతో కిషోర్ తిరుమల ఓ సినిమా చేయబోతున్నారు. ఇప్పటికే ఇద్దరి మధ్య చర్చలు పూర్తయ్యాయి. కిషోర్ తిరుమల దర్శకుడు మాత్రమే కాదు... మంచి రచయిత కూడా. రామ్ పోతినేని హీరోగా దర్శకత్వం వహించిన 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగి', సాయితేజ్ హీరోగా తీసిన 'చిత్రలహరి' చిత్రాలు మంచి విజయం సాధించాయి. శర్వానంద్, రష్మిక జంటగా కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన 'ఆడవాళ్ళూ మీకు జోహార్లు' ఒక వర్గం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. కిషోర్ తిరుమల రచన, దర్శకత్వం మీద రవితేజకు మంచి అభిప్రాయం ఉంది. పైగా, 'పవర్' సినిమా రైటింగ్ టీంతో కిషోర్ తిరుమల ట్రావెల్ చేశారు. కొన్ని రోజుల క్రితం రవితేజను కలిసి ఆయన ఒక కథ చెప్పడం, దానికి మాస్ మహారాజ్ ఓకే చేయడం జరిగాయి. ఆల్రెడీ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యింది. ఈ సినిమా నిర్మాత ఎవరనేది త్వరలోనే బయటకు రానుంది. ప్రస్తుతం రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' షూటింగ్ జరుగుతోంది. మార్చి నెలకి ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుంది. ఆ తర్వాత కిషోర్ తిరుమల సినిమాను సెట్స్ మీదకు తీసుకు వెళ్లాలని రవితేజ డిసైడ్ అయ్యారు. ఏప్రిల్ సెకండాఫ్ లేదా మే నెలల్లో సినిమా షూటింగ్ మొదవలయ్యే అవకాశం ఉంది.

## ఏమిటో నితిన్ ధైర్యం?



అంతా అనుకున్నట్లు జరిగితే నితిన్ కొత్త చిత్రం రాబిన్ హుడ్ ఎప్పుడో రిలీజైపోయి ఉండాలి క్రిస్మస్‌కు అనుకున్న ఆ చిత్రం కొన్ని కారణాలతో వాయిదా పడింది. ఒక దశలో సంక్రాంతి రిలీజ్ అన్నారు కానీ.. అలాంటిదేమీ జరగలేదు. వేసవి సీజన్‌ను ఆరంభిస్తూ మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు చివరగా కొన్ని వారాల కిందటే ప్రకటించారు. కానీ అదే రోజుకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీ హరిహర వీరమల్లు షెడ్యూల్ అయి ఉండడంతో అయోమయం తప్పలేదు.పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్.. తన ఆరాధ్య కథానాయకుడి సినిమాకు పోటీగా తన చిత్రాన్ని రిలీజ్ చేస్తాడని ఎవ్వరూ భావించడం లేదు. దీన్ని బట్టి పవన్ సినిమా మార్చి 28న రాదని ఫిక్సయిపోయారు అందరూ. కానీ గత కొన్ని రోజులుగా హరిహర వీరమల్లు అప్‌డేట్స్‌తో ఊరిస్తోంది. ఇటీవలే నిర్మాత ఏఎం రత్నం సైతం తమ చిత్రాన్ని మార్చి 28నే రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. హరిహర వీరమల్లు షూట్ గురించి కూడా ఇటీవలే అప్‌డేట్ బయటికి వచ్చింది. పవన్ మీద వారం రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలుందని.. ఆ షెడ్యూల్ కోసం పవన్ కాల్ షీట్స్ కూడా ఇచ్చాడని వార్తలు వచ్చాయి. దీంతో హరిహర వీరమల్లు మార్చి 28కి వస్తుందని పవన్ ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయి ఉన్నారు. అదే నిజమైతే నితిన్ సినిమా ఆటోమేటిగ్గా రేసు నుంచి తప్పుకుంటుందని భావిస్తున్నారు. కానీ రాబిన్ హుడ్ రిలీజ్ విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లు తగ్గట్లేదు. తాజాగా 50 రోజుల రిలీజ్ కౌంట్ డౌన్‌తో ఒక పోస్టర్ వదిలారు. సినిమా థియేటర్లలో ఈ సినిమా టీజర్‌ను ప్రదర్శిస్తూ ప్రమోషన్ల సందడి కూడా ఆరంభించారు.

## 'అఖండ 2: తాండవం'కి విలన్‌గా ఆది పినిశెట్టి



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న హైలీ యాంటిసిపేటెడ్ చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ సినిమాతో వీరిద్దరూ నాల్గవసారి కొలాబరేట్ అయ్యారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన మునుపటి బ్లాక్ బస్టర్ చిత్రం 'అఖండ'కు ఇది సీక్వెల్. 'అఖండ'ను మించేలా 'అఖండ 2: తాండవం' యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. బాలయ్య బిడ్డ ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్‌ని మేకర్స్ వదిలారు. ఈ అప్డేట్‌లో మోస్ట్ ట్యాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి తన కెరీర్‌లో ఒక ఎక్సయిటింగ్ చాపర్ట్‌ని మార్క్ చేస్తూ, ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రను పోషించబోతున్నట్లుగా మేకర్స్ తెలిపారు. బోయపాటి దర్శకత్వంలో వచ్చిన 'సరైనోడు' సినిమాలో ఆదిని ఇంటెన్స్ పాత్రలో చూపించిన దర్శకుడు.. ఈ సినిమాలో మరోసారి ఫెరోషియస్‌గా, తన కెరీర్‌లో మోస్ట్ ఇంపాక్ట్ పాత్రలలో ఒకటిగా రూపొందించారని తెలుస్తుంది. ఆది ఈ మూవీలో కొత్త లుక్‌లో కనిపించనున్నారని.. బాలకృష్ణ, ఆది మధ్య జరిగే ఫేస్ ఆఫ్ అభిమానులకు ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ విజువల్ ఫీస్ట్ అందించబోతోందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ 7 ఎకర్స్‌లో ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ నిర్మించిన గ్రాండ్ సెట్‌లో జరుగుతోంది. ఈ సెట్స్‌లో ప్రస్తుతం బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌ను రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ పర్యవేక్షిస్తున్నారు. బాలకృష్ణతో పాటు ఆది పినిశెట్టి ఈ యాక్షన్-ప్యాక్డ్ షూట్‌లో పాల్గొంటున్నారని సమాచారం

# ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ – ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఢిల్లీలో అధికారం కోల్పోయింది.. అయితే.. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం న్యూఢిల్లీ స్థానంలో ఓటమి పాలయ్యారు.. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ నేత పర్వేష్ వర్మ విజయం సాధించారు. అయితే.. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని ఆప్ అధినేత కేజ్రీవాల్ పేర్కొన్నారు. విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా.. బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా.. అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో నిర్మాణాత్మక ప్రతిపక్ష



పాత్ర పోషిస్తాం.. ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆప్ పాలనలో10 ఏళ్లలో ఢిల్లీలో చాలా అభివృద్ధి పనులు చేశామని.. విద్య, వైద్యం, తాగునీటి విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేశామని.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామన్నారు. ఆప్ కార్యకర్తలు ఎన్నికల్లో బాగా పనిచేశారు వారికి అభినందనలు అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

**న్యూఢిల్లీ:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా లోక్‌సభ మాజీ సభ్యుడు., బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. తద్వారా బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో మొదటి స్థానంలో నిలిచారు. గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కేవలం 4,568 ఓట్లకే పరిమితమయ్యారు. కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ సీఎం రేసులో మొదటి స్థానంలో నిలిచారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల వ్యూహంలో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది బీజేపీ ముందుగా ప్రకటించలేదు. బీజేపీకి సీఎం అభ్యర్థి లేదని, ఓటమిని ముందే అంగీకరించిందని 'ఆప్' విమర్శలు గుప్పించినా బీజేపీ తమ వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లింది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లినప్పటికీ బీజేపీ ఘనవిజయం సాధించడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యూహం ఫలించిందని స్పష్టమవుతోంది.

### వర్మకు కలిసొచ్చే అంశాలివే...

బీజేపీ కొత్త సీఎంగా పర్వేష్ వర్మకు బీజేపీ పగ్గాలు అప్పగించే విషయంపై బీజేపీ అధికారికంగా ప్రకటించనప్పటికీ ఆయనకు కలిసొచ్చే అంశాలు చాలానే ఉన్నాయి. బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు. జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు. న్యూఢిల్లీ నియోజవర్గం జాట్ ఆధిపత్యం ఉన్న సీటు కానప్పటికీ జాట్ వర్గాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందని తరచు ఆప్ విమర్శలు గుప్పిస్తూ వచ్చేది.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967